




RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 01 సంచిక : 311 | ఆదివారం 22 డిశంబర్ 2024 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-01 ISSUE - 311 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 22 SUNDAY DECEMBER 2024 PAGES : 8 Rs :2-00


### ఏపీలో భారీ వర్షాలు..

# సీఎం చంద్రబాబు అధికారులకు కీలకఆదేశాలు

అమరావతి: బంగాళాఖాతంలో ఏర్ప డిన అల్పపీడనం మరింత బలప డటంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా చాలా ప్రాంతాలలో వర్షాలు విస్తారంగా కురుస్తు న్నాయి. శీతాకాలం లోనూ కురు స్తున్న వర్షా లు అన్నదాతలకు ఇబ్బంది కలిగి స్తున్నాయి. ప్రస్తుతం బంగాళాఖా తంలో ఏర్పడిన అల్పపీడనం వాయు గుండంగా మారి ఉత్తర ఈశాన్య దిశగా కదులుతు ందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది.

**ఉత్తరాంధ్రలో భారీవర్షాలు** : ఈ క్రమంలో అల్ప పీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఉత్త రాంధ్రలో భారీవర్షాలు కురుస్తున్నాయి. శ్రీకా కుళం, విజయనగరం, పార్వతీపురం మ న్యం జిల్లాలలో కొన్ని ప్రాంతాలలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. ఇదే సమయ ంలో నేడు అల్లూరి సీతారామరాజు, విశాఖ పట్నం, కాకినాడ, అనకాపల్లి, అంబేద్కర్ కోనసీ మ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో కూడా తేలికపాటి వర్షాలు కురుస్తున్నాయి.

**భారీ వర్షాలపైన సీఎంవో అధికారులతో సమీక్ష చేసిన సీఎం చంద్రబాబు**



అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలతో సముద్రం కూడా అల్లకల్లోలంగా మారింది. ఈ నేపథ్యంలో ఈ మంత్రి చంద్రబాబు నాయుడు కురుస్తున్న భారీ వర్షాల పైన సీఎంవో అధికారు లతో సమీక్ష నిర్వహించారు. అధికారులు అప్ర మత్తంగా ఉండాలని సూచనలు చేశారు. ఈ సందర్భంగా వర్షాలు కురిసే జిల్లాలలో పరిస్థి తులను ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**జిల్లాలలో వర్షాల పరిస్థితులను సీఎం దృష్టికి తీసుకెళ్లిన అధికారులు**

ఇక అధికారులు అనేక జిల్లాలలో వర్షాలు పడు తున్న పరిస్థితులను, తీసుకుంటున్న చర్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, అధికారులు ఏ విధంగా అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు అనేది సీఎం దృష్టికి తీసు కువెళ్లారు. మరోవైపు కొన్ని జిల్లాలలో భారీ వర్షాల కారణంగా సెలవులు ప్రకటించారు.

**పంటలు దెబ్బ తిన్నాయి..రైతులకు సాయం అందేలా చూడాలన్న సీఎం**

ఇక ఈ సందర్భంగా ఏపీ సీఎం చం ద్రబాబు మాట్లాడుతూ ఏపీలో కురుస్తున్న వర్షాల కారణంగా కొన్ని ప్రాంతాలలో పంటలు దెబ్బతిన్నా యని, వర్షాల అనంతరం పంట నష్టం వివరా లను సేకరించాలన్నారు. రైతులు ఆందోళన చెం దాల్సిన అవసరం లేదన్నారు. రైతులకు సాయం అందేలా చూడాలని చంద్రబాబు పేర్కొన్నారు.

**అప్రమత్తంగా ఉండాలని సూచన**

భారీ వర్షాలకు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు రైతులకు అందేలా చూడాలని, తద్వారా రైతులు జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. అన్ని స్థాయిలలోనూ అధికారులు అప్రమత్తంగా ఉండి పని చేయా లని ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు.

## ఏపీ ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా మధుమూర్తి నియామకం



అమరావతి:ఏపీ ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా మధుమూర్తి నియమితులయ్యారు. మూడేళ్లపాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ మేరకు విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, ప్రొఫెసర్ మధుమూర్తి ప్రస్తుతం వరంగల్ ఎన్ఐటీ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సభ్యుడిగా ఉన్నారు.గుంటూరు జిల్లా తెనాలి మండలం జాగర్లమూడికి చెందిన మధుమూర్తి విశాఖపట్నంలో విద్యనభ్యసించారు. ప్రస్తుతం హనుమకొండలో ఉంటున్నారు. ఇక ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజే అప్పటి చైర్మన్ హేమచంద్రారెడ్డి తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఈ పోస్టు ఖాళీగానే ఉంది. వైస్ చైర్మన్ రామమోహన్‌రావు ఇన్‌ఛార్జిగా కొనసాగుతున్నారు.

### చాగంటి సేవల కొనసాగింపు పై ..

## చంద్రబాబు తాజా నిర్ణయం..



అమరావతి: ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటే శ్వరరావు సేవల విష యంలో సీఎం చం ద్రబాబు మరో కీలక నిర్ణయం తీసు కున్నారు. ఇప్పటికే కేబినెట్ హోదాతో చాగం టికి విద్యా ర్థులు-నైతికత విలువల సలహాదారు పదవి ఖరారు చేసారు. ఈ నిర్ణ యం తరు వాత చంద్రబాబు, లోకేష్ ను కలిసిన చాగంటి ప్రభు త్వం ఖరారు చేసిన బా ధ్యతలు స్వీకరిస్తున్నట్లు ప్రక టించారు. అయితే, తాజాగా మంత్రివర్గ భేటీలో జరిగిన చర్చ మేరకు చాగంటికి ప్రభుత్వం మరో కీలక బాధ్యత కేటాయించింది.చాగంటికి మరో బాధ్యత : ఏపీ ప్రభుత్వం నామినేటెడ్ పదవుల ఖరారు వేళ చాగంటి కోటేశ్వర రావుకు కేబినెట్ హోదాలో కీలక బాధ్యతలు అప్పగించింది. జగన్ హయాంలోనూ చాగంటికి పదవి కేటాయించినా.. ఆ టైం లో ఆయన స్వీకరణకు ముందుకు రాలేదు. కానీ, కొద్ది రోజుల క్రితం చంద్రబాబు, లోకేష్ తో చాగంటి సుదీర్ఘ భేటీ జరిగింది. తాను ప్రభుత్వం కేటాయించిన బాధ్యతల స్వీకరణకు సిద్దంగా ఉన్నట్లు చాగంటి వెల్లడించారు. విద్యార్ధులకు మంచి మార్గంలో నడిపంచేలా నైతిక విలువలను బోధించే లా తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పుకొచ్చారు.

3వ పేజీలో

### మోదీ రూల్‌లో పవన్‌కీ రోల్..

## గేమ్ ఛేంజర్..



3వ పేజీలో

అమరావతి: మరో వారంలో 2024 సంవత్సరం ముగియనుంది. కానీ, 2024 కేంద్రంలో మోదీ మూడో సారి ప్రధాని అయ్యారు. అందులో ఏపీ కీలక భూమిక పోషించింది. ఎన్డీఏకు ఏపీ నుంచి 21 లోక్ సభ స్థానాలు దక్కాయి. ఏపీలో 164 స్థానాలతో అధికారంలోకి వచ్చింది. ఈ గెలుపు వెనుక పవన్ కారణ మంటూ మోదీ పార్లమెంట్ వేదికగా చెప్పారు. ఈ ఫలితాలతో పవన్ పైన నమ్మకం పెరిగిన మోదీ వచ్చే ఎన్నికల కోసం పవన్ ను దక్షిణాది రాష్టాల పై అస్త్రంగా ప్రయోగించేందుకు సిద్దమయ్యారు.

## జగన్‌కి బిగ్ బూస్ట్..

### వైసీపీలోకి కీలక నేత ఎంట్రీ..?




అమరావతి: ఓడలు బండ్లు అవుతాయ్, బండ్లు ఓడలు అవుతాయ్ అంటే ఏంటో అనుకుం టాము. కానీ వైసీపీని చూస్తే ఇది నిజమే అనిపిస్తోంది. ఆ పార్టీ స్థాపించిన నాటి నుంచి కూడా ప్రజల్లో ఉన్న జగన్, గత ఎన్నికల్లో దారుణ ఓటమిని మూటగ ట్టుకు న్నారు. 2012లో జరిగిన ఉప ఎన్నికల్లో 15 స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో 12 గెలుపుకుని చరిత్ర సృష్టిం చారు. 2019లో జరిగిన ఎన్నికల్లో 151 సీట్లలో ఘన విజయం సాధించారు. కట్ చేస్తే ఇటీవల జరిగిన ఎన్ని కల్లో కేవలం 11 స్థానాల్లో మాత్రమే గెలిచి ప్రతిపక్ష హోదా కూడా సాధించలేకపోయింది.పార్టీ ఓడిపో యిన తర్వాత చాలామంది వైసీపీ నేతలు పార్టీకి రాజీ నా మా చేశారు.మాజీ మంత్రులు సైతం పార్టీకి గుడ్ బై చెప్పేశారు.

3వ పేజీలో

### ఏపీలో ఉచిత బస్సు ప్రయాణంపై ...

## మరో ముందడుగు



అమరావతి: ఏపీలో మహిళలు ఎప్పుడెప్పుడా అంటూ ఎదురు చూస్తోన్న పథకం.. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం. అధికారంలోకి వచ్చిన వెంటనే దీన్ని అమలు చేస్తామంటూ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల సమయంలో ప్రకటిం చారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్.ఇప్పుడు ఏడు నెలలు గడుస్తోన్నాయి. అయినప్పటికీ దీని ఊసే ఎత్తట్లేదు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం. ఆగస్టు 15వ తేదీన ఖచ్చితంగా అమలుచేస్తామని ప్రకటించినప్పటికీ అది వాస్తవ రూపాన్ని దాల్చలేకపోయింది.ఇప్పుడు మరో తేదీ బయటికొచ్చింది. సంక్రాంతి పండగ నాడు ఈ పథకాన్ని అమలు చేసేలా చర్యలు తీసుకుంటామంటూ రవాణా శాఖ మంత్రి రామ్‌ప్రసాద్ రెడ్డి ఇటీవలే వెల్లడిం చారు. త్వరలో మహిళలకు ఉచిత బస్ సదుపాయం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఏపీఎస్ఆర్టీసీ డోర్ డెలివరీ సర్వీస్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.సంక్రాంతి పండగ కానుకగా మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేసే దిశగా కసరత్తు చేస్తోన్నామని చెప్పుకొచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళల కు ఉచిత బస్సు పథకం అమల్లోకి తీసుకు రావాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి ఉన్నామని చెప్పా రు.ఈ దిశగా తాజాగా చం ద్రబాబు- పవన్ కల్యాణ్ ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. ఉచిత బస్సు పథకం అమలు గురి ంచి అధ్యయనం చేయడానికి ఓ కమిటీని ఏర్పాటు చేసింది. మొత్తం ముగ్గురు మంత్రులు ఇందులో సభ్యులుగా ఉన్నారు. రవాణా శాఖ, మహిళా-

3వ పేజీలో

## పవన్ కల్యాణ్‌కు కంగ్రాట్స్ చెప్పిన మాజీ జేడీ లక్ష్మీనారాయణ

**మారుమూల గిరిజన గ్రామం బాహుజోలలో పర్యటించిన పవన్**
**బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన**
**మీ అంకితభావం ప్రశంసనీయం అంటూ మాజీ జేడీ ట్వీట్**



అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిన్న పార్వతీపురం మన్యం జిల్లాలోని బాహుజోల అనే మారుమూల గిరిజన గ్రామంలో పర్యటించి, బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం తెలిసిందే. దీనిపై సీబీఐ మాజీ జేడీ, జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు వీవీ లక్ష్మీనా రాయణ స్పందించారు. గిరిజిన ప్రాంతాల్లో పర్యటించి నందుకు మీకు శుభాభినందనలు అంటూ పవన్ ను ఉద్దేశించి ట్వీట్ చేశారు. గిరిపుత్రుల అభివృద్ధి కోసం మీ అంకితభావం నిజంగా ప్రశంసనీయం అని కొనియాడారు. "గిరిజనుల అభివృద్ధి కోసం రాజ్యాంగంలో పొందుపరిచిన 46, 244, 244ఏ, 275(1) అధికరణల్లోని నిబంధనలు వారికి విద్య, భూ హక్కులు, సంక్షేమం కల్పించాలని సూచిస్తున్నాయి. గిరిజన సంక్షేమం కోసం నిధులకు గిరిజన ఉప ప్రణాళిక, కేంద్ర ప్రభుత్వం, గిరిజన వ్యవహారాల పథకాలు, జిల్లా ఖనిజ లవణాల ఫౌండేషన్ కీలక వనరులుగా ఉన్నాయి. గిరిజనులకు కేటాయించిన నిధులు అట్టడుగుస్థాయి వరకు చేరేలా, గిరిజన పథకాలు సమర్థవంతంగా అమలు చేసేలా మీ నాయకత్వంలో కృషి జరుగుతుందని ఆశిస్తున్నాను" అంటూ లక్ష్మీనారాయణ తన ట్వీట్ లో పేర్కొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# ఘనంగా ప్రజలు మెచ్చిన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

రామసముద్రం డిసెంబర్ 21 రాయల్ జర్నలిజం. మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ నందు శనివారం వైసిపి పార్టీ అధినేత ప్రజలు మెచ్చిన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను రామసముద్రం మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు వైసిపి పార్టీ అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి భారీ కేకలు కట్ చేశారు. అనంతరం చెంబకూర్ కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఆయనకు వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఆయన ఆధ్వర్యంలో భారీ కేక్ ని కట్ చేసి జగన్మోహన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు.అనంతరం మండల ఎంపీపీ కుసుమకుమారి మాట్లాడుతూ రాష్ట్రం లో సంక్షేమ పథకాలను పేదప్రజలకు అందించిన గొప్ప మహా నేత జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. ఆయన సేవలు మరువలేమని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమం పేద ప్రజలకు అందించే



విషయంలో అంత గొప్ప మనసున్న ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని ఆయన అభిమానం ఇక్కడ ప్రజలను చూస్తుంటేనే అర్థం అవుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో మరలా జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం తథ్యమని చెప్పారు. జడ్పిటిసి సిహెచ్ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. పేదవాడి ఆకలి తీర్చడం కోసం ప్రత్యేకంగా సంక్షేమానం దించడంలో ఆయన తర్వాతే ఎవరైనా అని తెలిపారు. ఆయన నిండు నూరేళ్లు చల్లగా ఉండి పేద ప్రజల కోసం మరింత కృషి చేసి ఆయన నాయకత్వం పేద ప్రజలకు వరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో అధ్యక్షుడు కేశవరెడ్డి, సీనియర్ నాయకులు భాస్కర్ గౌడ్, వైస్ ఎంపీపీ రమణారెడ్డి, కొండూరు కృష్ణారెడ్డి, గుండ్లపల్లి వేణుగోపాల్ రెడ్డి,రాధారెడ్డి ,కృష్ణారెడ్డి, తిమ్మారెడ్డి,దొడ్డిపల్లి ఆనంద్, కనగాని గేవ్వన్నా, సర్పంచులు ఉదయ్ శంకర్ రెడ్డి, చరణ్, రెడ్డప్ప నాయుడు, సిహెచ్ ప్రకాష్,దర్శన్ గౌడ్, తిప్పరాజు, జీకే చంద్ర, పేట్ల మస్తాన్, సర్దార్ భాష, బిసి సెల్ బాలాజీ, మాజీ మాల మహానాడు అధ్యక్షుడు అంబరీష్, నరసాపురం శ్రీనివాసులు, ఈశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ ఈశ్వర్, బండ్ల ప్రభాకర్, మనేవారిపల్లి హరిప్రసాద్, మస్తాన్, మినికి సుబ్బారెడ్డి, ఇమ్రాన్, వాటర్ సెమి, నారాయణస్వామి, కృష్ణప్ప, శివ, కృష్ణమూర్తి, షంషేర్, రాజన్న, జింకల సీన , విశ్వనాథరెడ్డి ఎంపీటీసీ, వాలిరెడ్డి, విజయ్, సిహెచ్ అంబరీష్ రెడ్డి, బసప్ప, కేశవ, వీరభద్రప్ప, రెడ్డి వీర గౌడ్, రమణ, సుబ్రహ్మణ్యం,నాగప్ప కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

ఆకివీడు. : ఆకివీడు వైఎస్ఆర్ సెంటర్లో మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు నంద్యాల లక్ష్మీ సీతారామయ్య మాట్లాడుతూ మాట తప్పని, మడమ తిప్పని ధైర్యశాలి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు.ఒక్క అబద్ధం ఆడితే ప్రభుత్వం ఏర్పడేదని, కానీ ఇచ్చిన మాట తప్పకూడదని, నెరవేరని హామీలు ఇవ్వలేదని, ఇచ్చిన మాట నెరవేర్చి నాయకుడు జగన్మోహన్ రెడ్డిని అన్నారు. గత ఐదేళ్లలో పేద ప్రజలకు ఉపయోగపడే ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని, అమ్మ ఒడి, ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ, డ్వాక్రా రుణాలు, ఇంగ్లీష్ మీడియం, పేద ప్రజలందరికీ ఇళ్ల స్థలాలు, వంటి ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారు అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం సూపర్ సిక్స్ అని, ఎన్నో అమలు చేయలేని అబద్ధపు హామీలు ఎన్నో ఇచ్చి పేద ప్రజలను మోసం చేశారన్నారు. జగన్మోహన్ రెడ్డి ఇటువంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, కోరారు. ముందుగా నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి, పేద ప్రజలకు దుప్పట్లు, పళ్ళు, మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో కేశిరెడ్డి మురళి,పుప్పాల పండు అంబటి రమేష్, గుండా సుందర రామనాయుడు, హుస్సేన్, మోర జ్యోతి, గుండు గోల్లు ధనరాజు, జ్యోత్స్న, గుండు గుండు సావిత్రి, మన్నే లలితా దేవి, మన్నే పోతరాజు, ఆరిఫ్, జక్కి, గ్లాడిసన్, కే సి రెడ్డి దిలీప్, మాబు, గేదెల అప్పారావు, దొడ్డి జగదీష్, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# భూ సమస్యలపై 23 అర్జీలు

రాయల్ జర్నలిజం (కాకుమాను) రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యలపై చేపట్టిన కార్యక్రమంలో భాగంగా శనివారం జరిగిన రెవెన్యూ సదస్సుకు 23 అర్జీలు తహసిల్దార్ బి వెంకటస్వామి తెలిపారు. మండల పరిధి లోని కొండపాటూరు గ్రామంలో జరిగిన రెవిన్యూ సదస్సు కార్యక్రమానికి పలు శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ బి వెంకట స్వామి మాట్లాడుతూ రెవెన్యూ సంబంధిత సమస్యలపై ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని గ్రామాల్లోని రైతాంగం ప్రతి ఒక్కరూ వినియోగించుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

# పట్టా భూముల్లోంచి సహదేవ రెడ్డి రోడ్డు..

- పట్టా భూముల్లోంచి సహదేవ రెడ్డి రోడ్డు..
- దగ్గరుండి వేయిస్తున్నరు:-భూ యజమానులు ఆవేదన
- మా భూముల మధ్యలోంచి తన జాగకు రోడ్డు
- ' మాకు చెప్పకుండానే పనులు చేపట్టారు..
- అనుమతిలేకున్నా అధికారబలంతో దౌర్జన్యం
- ' మా భూముల వద్దకు మమ్మల్నే పోనిస్తలేరు
- కొండవాండ్లపల్లె భూమి యజమానుల ఆవేదన
- ' రహదారి పనులు అడ్డుకుని ఆందోళన



రాయల్ జర్నలిజం సంబేపల్లి డిసెంబర్ 21అన్నమయ్య జిల్లా సంబేపల్లి పల్లె మండలం నారాయణ రెడ్డి గారి పల్లి గ్రామం కొత్త వడ్డేపల్లి తమ పట్టా భూముల నుంచి సమాచారం లేకుండానే.. ఎలాంటి అనుమతులు లేకుండానే డేరంగుల సురేష్ సన్నాఫ్ చంద్ర చెందిన స్థలానికి రోడ్డు వేస్తున్నారని, కొండవాండ్లపల్లె చెందిన బాధిత యజమానులు ఆవేదన వ్యక్తంచేశారు. సహదేవ రెడ్డి దేరంగుల హరీష్ దేరంగుల అంజి జడపాల రామ్మోహన్ జడపాల వెంకటేశ్వర వెంకటరమణ చంద్రగిరి రామానుజులు చంద్రగిరి మోహన్ జడపాల అంజి దేరంగుల చంద్ర కృష్ణ అధికార బలాన్ని ఉపయో గించుకొని తమ భూముల్లోంచి అక్రమంగా వారి ఇంటి వద్దకు రోడ్డు వేయించు కుంటు న్నారని ఆరోపిం చారు. కొనసాగు తున్న రోడ్డు పనులను శుక్రవారం అడ్డుకొని ఆందోళన చేశారు. ఈ సంద ర్భంగా బాధితులు, పట్టా భూముల యజమా నులు దేరంగుల సురేష్ , దేరంగుల చంద్ర మాట్లాడుతు. కొత్తవడ్డెపల్లె గ్రామస్థులు కొంత మంది కంచె తొలగించాలి అన్నారు. లేకుంటే ప్రక్క పొలం వాళ్ళు ఒప్పుకోలేదు మాకు రోడ్డు ఇంకా వెడల్పు కావాల న్నారు మా అన్నపై దాడి చేశారు. గ్రామస్థులు తొందగా రావాల్సందిగా పోను చేశారు, మా అమ్మ పై దాడి చేశారు ఊరి గ్రామస్తులు నాకు ఫోన్ చేసి తొందరగా రమ్మన్నారు

**నేను నా భార్య వెంటనే కలిసింది మా పల్లెకి వెళ్ళాము**

నా మీద నా భార్య మీద దాడి చేశారు జడపాల మోహన్ అతని భార్య నా మీదకి గడ్డపార తీసుకొని రాగా మా మా అమ్మ ఇంట్లో తాళం వేశారు గ్రామస్తులు మా ఇంటిపై రాళ్లతో కథలతో గడ్డపాటి దాడి చేశారు ఇంటి ముందున్న సీసీ కెమెరాను



పగలగొట్టారు తర్వాత మా పొలం చెప్పిన కంచని తో మరి జెసిబి తో పగలగొట్టడం జరిగింది దయచేసి అధికారులు ఒక న్యాయం చేయవలసిందిగా కోరుచున్నాము

# నరవకాట పల్లి సచివాలయంలో రెవెన్యూ సదస్సు



రాయల్ జర్నలిజం ఒంటిమిట్ట డిసెంబర్ 21: ఒంటిమిట్ట మండలం పరిధిలోని నరవకాటపల్లె సచివాలయంలో రెవెన్యూ సదస్సు ఏర్పాటు ఒంటిమిట్ట మండలం పరిధి లో నర్వకాటపల్లె గ్రామసచివాలయంలో రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది సచివాలయ పరిధిలోని ప్రతి రైతు సమస్య పరిష్కార దిశగా ఏర్పాటు చేసి తనకి ప్రభుత్వం అదేవిధంగా సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది ఈ సదస్సులో భూ సమస్యలపై అర్జీలు సమర్పించిన రైతు సమస్య పరిష్కారమే ధ్యేయంగా రెవెన్యూ సదస్సు కార్యక్రమము చేస్తున్నామని మండల తాసిల్దార్ రమణమ్మ తెలియజేశారు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు సచివాలయ సిబ్బంది కూటమి నాయకులు చెరువు ప్రెసెంట్ పాటూరు గంగిరెడ్డి వైస్ ప్రెసిడెంట్ యానాదయ్య ఉపసర్పంచినాగరాజు టిడిపి యువ నాయకుడుమల్లేష్ పిచ్చయ్య యాదవ్ కడపసుబ్బయ్య పొట్టేటీ రాజారెడ్డి టకోలివెంకటేశ్వర్ రెడ్డి బొబ్బిలి రాయుడు పులి సుబ్రహ్మణ్యం పులి ఓబులేసు చెవుల మల్లేష్ పులి శివ, పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# ఓ పండుగలా జగనన్న జన్మదిన వేడుకలు





రామసముద్రం. డిసెంబర్ 21 రాయల్ జర్నలిజం. మండలంలో ప్రతి పంచాయతీలోనూ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలలో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. భారీ బాలసంచా పేల్చి జగన్ నినాదాలతో గ్రామాలు మారుమోగాయి పెద్దకూరపల్లి పంచాయతీలో తిరుమల రెడ్లపల్లి మరియు మోటుకు గడ్డ గ్రామంలో సర్పంచి రెడ్డప్ప నాయుడు,వార్డ్ నెంబర్ శీన, సర్దార్ భాష ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు కు దాదాపు 250 మందికి పైగా హాజరై భారీ కేకను కట్ చేశారు.రామ సముద్రం మండలం ఆర్ నడింపల్లి పంచాయతీ ఎగువ నల్లప్ప గారి పల్లి నందు జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జడ్పీటీసీ రామ చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సిహెచ్ రామచంద్ర రెడ్డి, సిహెచ్ ప్రకాష్, హరి ప్రసాద్ నాయుడు, సర్దార్ భాష, గుణ శేఖర్, రమణప్ప, భరత్, విజయ్ కుమార్, దొరబాబు, బాబురావు, అఫ్రోజ్, వెంకటప్ప నాయుడు, జయపనాయుడు, విశ్వనాథ నాయుడు,వెంకటరమణ నాయుడు, కే మధు, శంషీర్ భాష, కే గంగాధర్, గణేష్, వెంకటరమణ నాయుడు, శివ, వైసిపి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# భారీ ర్యాలీతో సాన సతీష్‌కి ఘనస్వాగతం

## రూరల్ టిడిపి కో -కో ఆర్డినేటర్ కటకం శెట్టి వెంకట ప్రభాకర్ (బాబీ)



కాకినాడ (రాయల్ జర్నలిజం):రాజ్యసభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసి మొట్ట మొదటి సారిగా కాకినాడ వస్తున్న రాజ్యసభ సభ్యులు సాన సతీష్ బాబు కు రూరల్ నియోజకవర్గం టిడిపి నాయకులు, కార్యకర్తలు, ర్యాలీగా తరలివచ్చి ఘనస్వాగతం పలకనున్నారు. కాకినాడ రూరల్ టిడిపి కో -కో ఆర్డినేటర్ కటకం శెట్టి వెంకట ప్రభాకర్ (బాబీ) పిలుపు నిచ్చారు. టిడిపి కార్యాలయం లో శనివారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో కటకం శెట్టి బాబీ మాట్లాడుతూ రాజకీయాల్లో యువతను ప్రోత్సహిస్తూ ఇప్పటి వరకు తెర వెనక ఉండి, నారా లోకేష్ ప్రియ మిత్రునిగా, రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసి సొంత గడ్డ కాకినాడ కు విచ్చేస్తున్న సాన సతీష్ బాబు కు పార్టీ శ్రేణులు అభిమానులు వెలాదిగా తరలివచ్చి ఘన స్వాగతం పలకాలన్నారు. తన ఆధ్వర్యంలో భారీ ర్యాలీ ఏర్పాటు చేశామని సుమారు 100 కార్లతో నాయకులు కార్యకర్తలతో రాజమహేంద్ర వరం ఎయిర్ పోర్ట్ కి తరలి వెళ్లి జగ్గం పేట, కత్తిపూడి, పిఠాపురం మీదుగా కాకినాడ రూరల్ తిమ్మాపురం చేరుకుంటుందని, తిమ్మాపురం నుండి సుమారు 2000 బైక్ ల తో భారీ ర్యాలీ ఏర్పాటు చేశామని పార్టీ శ్రేణులు అభిమానులు తరలిరావాలని కోరారు. ఈ ర్యాలీ కోసం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాయకులు కార్యకర్తలు అభిమానులు క్రమ శిక్షణ తో జాగ్రత్తలు పాటిస్తూ ర్యాలీ లో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ మీడియా సమావేశంలో గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టా ప్రకాశ్ గౌడ్, మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొల్ల బత్తుల అప్పారావు, కర ప మాజి ఎంపిపి గుల్ల పల్లి శ్రీనివాస్, కాకర్లపల్లి చలపతి, కముజు నెహ్రూ, గుడాల లోవరాజు, వాసంశెట్టి సత్తిబాబు, పిల్లి వీరభద్రరావు, దాసరి దొరబాబు, కర్రి శ్రీను, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ గణతంత్ర దినోత్సవం సందర్భంగా..



సీతానగరం రాయల్ జర్నలిజం)జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రమైన సీతానగరంలోని స్థానిక పువ్వాడ సత్యమాంబ మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో విద్యార్థులు తో గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కన్నూరి సతీష్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గణిత పట్ల భయం పోయి దాని పట్ల అవగాహనా పెంచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు కు గణిత పోటీలు నిర్వహించడం జరిగింది. గణిత మేధావి శ్రీనివాస్ రామానుజన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు బ్రహ్మాజీ, పీడీ శంకర్, పుష్ప సరళ, నిర్మల రాజేశ్వరి, ఉమాదేవి, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు

# చిట్టి బాబాజీ ఆశ్రమంలో ఏనుగు (లీల) మృతి పై అభిరామ్ సంతాపం



సీతానగరం : మండలం లోని రాపాక పంచాయతీ పరిధి , లోని శ్రీరామనగరం చిట్టి బాబాజీ ఆశ్రమంలో ఏనుగు(లీల) మృతి చెంది నట్లు ఆశ్రమ వర్గాలు తెలిపా యి. విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి కార్యక్రమాల కో ఆర్డినేటర్ (మినిస్టర్) పెందుర్తి వెంకటేష్ తనయుడు పెందుర్తి అభిరామ్ సద్గురు చిట్టి బాబాజీ ఆశ్రమానికి చేరుకుని ఏనుగు (లీల) మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఏనుగు మృతి పట్ల వివిధ శాఖల అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమ ప్రతినిధి జగ్గు బాబు ను కలిసిసానుభూతి తెలిపారు. ఈ ఏనుగును గత పది సంవత్సరాలుగా వ్యక్తి శ్రద్ధలతో చూసుకు ంటున్నారని కేరళ నుండి దీన్ని బహుమతిగా అందజేశారని ఏనుగు వయసు ఇప్పటికి ఐదు సంవత్సరాలు వయసులో సీతానగరం మండలం పంపారని ఇది ఎప్పుడు 15 సంవత్సరాలు వయసు దీన్ని ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో పూజించే వారిని ప్రతి ఒక్కరికి తొండంతో దీవించదని దీని మృతితో మండలంలో ప్రతి ఒక్కరు ఆపోయారని. ఈ గజేంద్రుని ప్రతి ఒక్కరు పిల్లలు పెద్దలు భారీ సంఖ్యలో సందర్శించుకున్నారు. ఈ గజేంద్రుని శ్రీ సద్గురు చిట్టిబాబా ఆశ్రమం వారి గోశాల పెద్దకొండేపూడిలోగోశాలవద్దమధ్యాహ్నం అంత్యక్రియల కార్యక్రమం నిర్వహించారు.

# మరో ముందడుగు

(మొదటి పేజీ తరువాయి)

శిశు, గిరిజన సంక్షేమం, హోమ్ మంత్రులతో ఈ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి ఈ కమిటీకి సమన్వయకుడిగా వ్యవహరిస్తారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.ఉచిత బస్సు సౌకర్యం అమలువుతన్న రాష్ట్రాల్లో పర్యటించి.. దీనిపై ఓ సమగ్ర నివేదికను అందజేయడం ఈ కమిటీ ముఖ్య ఉద్దేశం. ప్రస్తుతం కర్ణాటక, తెలంగాణల్లో ఈ పథకం అమలులో ఉంది. ఈ రెండు రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. పెద్దగా ఎలాంటి కమిటీలు, అధ్యయ నాలు లేకుండానే మహిళల సంక్షేమాన్ని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గుర్తుంచుకుని దీన్ని అమలు చేసింది.

# చంద్రబాబు తాజా నిర్ణయం..

(మొదటి పేజీ తరువాయి)

**మంత్రివర్గంలో చర్చ :** పదవుల కోసం ఒప్పుకోలేదని.. తన మాటలతో పిల్లలకు మేలు జరిగితే చాలనే ఉద్దేశంతోనే అంగీకరించానని పేర్కొన్నారు. కాగా, ఇప్పుడు మరో బాధ్యత అప్పగించేలా సీఎం చంద్రబా బు నిర్ణ యం తీసుకున్నారు. ప్రభుత్వ సలహాదారు హోదాలో ఉన్న చాగంటి కోటేశ్వరరావుతో ప్రత్యే కంగా పుస్తకాలు తయారు చేయించాలని ముఖ్య మంత్రి చంద్రబాబు నిర్ణయించారు. తాజాగా జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో విద్యాశాఖ పైన చర్చ వేళ ఈ ప్రతిపాదన వచ్చింది.

**విద్యార్థులకు పంపిణీ :** దీంతో, చాగంటితో పిల్లల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు ఈ పుస్తకా లను రూపొందించి పంపిణీ చేయాలని డిసైడ్ అయి ంది. ఈ మేరకు మంత్రివర్గ భేటీలోనే నిర్ణయం తీసు కున్నారు. ఇదే సమయంలో కేజీ నుంచి పీజీ దాకా స్టూడెంట్స్‌కు విలువలతో కూడిన పాఠ్యప్రణాళిక త యారు చేయాలనే మరో నిర్ణయం కు ఆమోద ముద్ర వేసారు. సర్కారు బడుల్లో చదివే వారికి సర్వే పల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర స్కీమ్ కింద అందించే కిట్లలో భాగంగాఈపుస్తకాలనుపంపిణీచేయ నున్నారు.

# గేమ్ ఛేంజర్..

(మొదటి పేజీ తరువాయి)

**మోదీ ప్రశంసలు :** యే పవన్ నహీ ఆంధీ హై. కేంద్రంలో మూడో సారి అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్డీఏ పక్ష నేత గా ఎన్నిక కోసం జరిగిన సమావేశంలో అందరి సమక్షంలో పవన్ ను ఉద్దేశించి ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు ఇవి. ఏపీలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావటానికి.. అసలు మూడు పార్టీలు జత కట్టటానికి పవన్ కారణం. ప్రచారంలోనూ పవన్ తన మార్క్ దూకుడు ప్రదర్శించారు. అటు మోదీ, ఇటు చంద్రబాబు పైన గౌరవం చూపిస్తూనే.. జగన్ ఓటమిలో కీలక పాత్ర పోషించారు. సీట్ల విషయంలోనూ రాజీ పడి.. తాను తగ్గి.. కూటమిని నెగ్గేలా చేసారు.

**పవన్ కు ప్రాధాన్యత :** పోటీ చేసిన రెండు లోక్ సభ... 21 అసెంబ్లీ స్థానాల్లోనూ విజయం సాధించారు. కేంద్ర మంత్రివర్గం లో స్థానం కూడా కోరలేదు. అదే విధంగా తాజాగా జరిగిన రాజ్యసభ ఎన్నికల్లోనూ తన అన్నకు సీటు రాకపోయినా వేచి చూసే ధోరణితోనే ఉన్నారు. మోదీ మూడో సారి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పవన్ కు ప్రత్యేక గౌరవం అందుతోంది. తాజా ఢిల్లీ పర్యటనలోనూ పవన్ కు కేంద్ర మంత్రులు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు. కోరిన విధంగా నిర్ణయాలు అమలు చేసారు. ఇక, బీజేపీకి ప్రతిష్ఠాత్మకంగా మారిన మహారాష్ట్ర ఎన్నికల్లోనూ పవన్ ప్రచారం చేసారు. అక్కడ పవన్ కు వచ్చిన స్పందన బీజేపీ నాయకత్వాన్ని ఆకర్షించింది.

**గేమ్ ఛేంజర్ :** 2024 ఎన్నికల్లో బీజేపీ 240 స్థానాలకు మాత్రమే పరిమితమైంది. మధ్యప్రదేశ్‌లో మాత్రం బీజేపీ క్లీన్ స్వీప్ చేసింది. మరికొన్ని రాష్ట్రాల్లో బీజేపీకి వ్యతిరేక పవనాలు కనిపించాయి. తెలంగాణ లో బీజేపీ 8 స్థానాల్లో గెలుపొందింది. ఇక, జమ్మూ కాశ్మీర్ .. జార?ండ్ లో ఓడిన బీజేపీ ఈ ఏడాది లోనే హర్యానా, మహారాష్ట్రలో తిరిగి విజయం సాధించింది. బీజేపీ నాయకత్వానికి ఈ ఫలితాలు జోష్ పెంచాయి. ఈ ఫలితాలతో జమిలి దిశగా వేగంగా అడుగులు వేస్తున్నారు. జమిలి బిల్లును సభలో ప్రవేశ పెట్టిన కేంద్రం.. ఆ బిల్లులను జేపీసీకి సిఫార్సు చేసింది. ఇక.. 2025 తొలి రెండు నెలల్లో జరిగే ఢిల్లీ, బీహార్ ఎన్నికలు బీజేపీ నాయకత్వ సమర్థతకు పరీక్షగా నిలవనున్నాయి.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజు వేడుకలు



మండపేటరాయల్ జర్నలిజం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జగన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎం ఎల్ సి తోట మాట్లాడుతూ సంపద సృష్టిస్తామని కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రగల్భాలు పలికి ఇపుడు అన్ని చార్జీలు పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తున్నారని ధ్వజమెత్తారు. తొలుత రాజరత్న సెంటర్ లోని దివంగత మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహం కు పుల మాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం కార్యలయం వద్ద ఛైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి,వైసిపి నేతలు రెడ్డి రాధాకృష్ణ, వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి, కర్రీ పాపా రాయుడు, బురిగా ఆశీర్వాదం ల సమక్షం లో కేక్ కట్ చేశారు.అభిమానులు నియోజకవర్గ నలుమూల నుండి భారీ సంఖ్యలో అభిమానులు తరలి వచ్చారు.ఈ సందర్భం గా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు మద్యం షాపుల్లో ప్రజా ప్రతినిధులు జోక్యం ఉండదని చెప్పారన్నారు. దీనికి విరుద్ధంగా వాడ వాడ ల బెల్ట్ షాపులు వెలిసాయని విమర్శించారు.మద్యం వ్యాపారం లో 20 శాతం కమిషన్లు ప్రతినిధులు గుంజు తున్నారని ఆరోపించారు. మండపేట మునిసిపల్ కార్యలయం కు కూత వేటు దూరం లో మద్యం షాప్ ఏర్పాటు చేశారన్నారు.జగన్ హయంలో ఎక్కడో దూరంగా వుండే మద్యం షాపులను గుడి,బడి, చర్చి ల వద్ద చేర్చారని ఎద్దేవా చేశారు.ఇసుక దోపిడీ భారీ గా వుందన్నారు. ప్రభుత్వ చెప్పిన తరహాలో రు 16 వందలు మాత్రమే ఖర్చు అవుతుందని కపిలేశ్వరపురం తాతపూడి ర్యాంపు ల్లో రూ 6 వేలు నుండి ఏడు వేలు వసూలు చేస్తూ దోపిడీ చేస్తూన్నారని ధ్వజమెత్తారు.విద్యుత్ చార్జీలు విపరీతం గా పెంచారని దుయ్యబట్టారు. వచ్చే నెల ఒకటి నుండి భూములు, ఆస్తులురిజిస్ట్రేషన్ ఫీజులు పెంచుతున్నారని విమర్శించారు. ఈ ప్రభుత్వ అరాచకాలు భారిద్దమని చెప్పారు. మండపేట నియోజక వర్గంలో కార్యకర్తలు అందరూ ఐక్యంగా ఉండి ప్రజా వ్యతిరేక విధానాల పై పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. వైసీపీ కార్యకర్తలంతా తన కుటుంబం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి వుండమట్ల వాసు, వైసీపీ నాయకులు గారపాటి అశోక్, పిల్లా వీరబాబు, పలివెల సుధాకర్, పెంకే గంగాధర్, పెంకే వెంకట్రావు, సాధనల శివ భగవాన్, వల్లూరి రామకృష్ణ, ముక్కా దాలీయ్య,మహంతి అసిరి నాయుడు, శెట్టి నాగేశ్వరరావు, జెడ్పీటీసీ లు, ఎంపిపి లు, సర్పంచ్ లు,వార్డు మెంబర్ లు కౌన్సిలర్ లు నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణకు పెద్దపీట: ఛైర్ పర్సన్ రాణి



మండపేటరాయల్ జర్నలిజంమండపేట లో పారిశుద్ధ్య నిర్వహణ కు పెద్దపీట వేస్తున్నట్లు మండపేట పురపాలక సంఘం ఛైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి పేర్కొన్నారు.మండపేట పట్టణంలో మేజర్, మైనర్ డ్రైన్ల వార్షిక పూడికతీత పనులలో భాగంగా స్థానిక 20వ వార్డు వైస్సార్ కాలని మేజర్ మైనర్ డ్రైన్లలో చేపట్టిన పూడికతీత పనులను శనివారం పతివాడ నూక దుర్గారాణి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఎం.సత్తిరాజు,వైస్సార్సీపీ సీనియర్ నాయకులు యరమాటి వెంకన్నబాబు, కార్యకర్తలు గనిపే భూషణం,పేరూరి మాధవి,కొమ్మోజు నాగేశ్వరరావు,శానిటరీ సెక్రెటరీ వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌కి బిగ్ బూస్ట్..

(మొదటి పేజీ తరువాయి)

వైసీపీ నుంచి వెళ్లే నేతలే కనిపిస్తున్నారు తప్పిస్తే.. వైసీపీలోకి వచ్చే నేతలు ఎవరూ కూడా కనిపించడం లేదు. ఇలాంటి తరుణంలో ఓ సీనియర్ నేత వైసీపీ వైపు చూస్తున్నారనే వార్త ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఆ నేత మరెవ్వరో కాదు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శైలజానాథ్. తాజాగా ఆయన కర్నూల్‌లో జరిగిన ఓ వివాహ కార్యక్రమంలో జగన్‌ను కలిశారు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సైతం బయటకు రావడం జరిగింది. దీంతో ఆయన వైసీపీ తీర్థం పుచ్చుకోవడం ఖాయమనే మాటలు వినిపిస్తున్నాయి.2019 ఎన్నికలకు ముందు కాంగ్రెస్ బాధ్యతల నుంచి తప్పుకున్న శైలజానాథ్, ఆ తర్వాత పెద్దగా యాక్టివ్ పాలిటిక్స్ చేయడం లేదు. గత ఎన్నికల్లో సైతం ఆయన పోటీకి దూరంగా ఉన్నారు. ఇదే సమయంలో ఆయన షర్మిల తీరుపై కూడా గుర్రగా ఉన్నారని సమాచారం. దీని కారణంగానే శైలజానాథ్ రాజకీయాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. అయితే ఆయన తిరిగి యాక్టివ్ పాలిటిక్స్ చేయాలని చూస్తున్నారు. దీనిలో భాగంగానే శైలజానాథ్ వైసీపీలో చేరాలని చూస్తున్నారని తెలుస్తోంది. ఆయన వైసీపీలో చేరతారని ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతోంది. ఈక్రమంలోనే కర్నూల్‌లో జగన్‌తో శైలజానాథ్ భేటీ అయినట్టు తెలుస్తోంది.శైలజానాథ్ దివంగత సీఎం వైఎస్ఆర్ హయంలో మంత్రిగా ఓ వెలుగు వెలిగారు. ముఖ్యంగా రాజశేఖరరెడ్డి అనుచరుడుగా ఆయనకు మంచి గుర్తింపు ఉంది. శైలజానాథ్ గతంలో శింగనమల నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించారు. వైసీపీకి సైతం ఇక్కడ పంచి పట్టుంది. 2014,2019 వరుస ఎన్నికల్లో ఇక్కడ వైసీపీ అభ్యర్థి విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో జొన్నలగడ్డ పద్మావతికి టికెట్ ఇస్తే వైసీపీ నుంచి ఆమె ఎమ్మెల్యే అయ్యారు. అయితే 2024లో మాత్రం సిట్టింగ్ ఎమ్మెల్యే పట్ల వ్యతిరేకత ఉందని భావించి జగన్ ఇక్కడ కొత్త ప్రయోగం చేశారు.రాజకీయాలకు కొత్త అయిన టిప్పర్ డ్రైవర్‌కి టికెట్ ఇచ్చి గెలిపిద్దామనుకున్నారు. కానీ కూటమి అభ్యర్థి ఇక్కడ నుంచి విజయం సాధించారు. ఇప్పుడు శైలజానాథ్ వైసీపీలో చేరితే , శింగనమల నియోజకవర్గం బాధ్యతలను ఆయనకు అప్పగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. జనవరి నెలలో శైలజానాథ్ వైసీపీ తీర్థం పుచ్చుకుంటారని తెలుస్తోంది.ఇదే కనుక జరిగితే శింగనమల నియోజకవర్గంలో ఫ్యాన్ జోరు పెరగడం ఖాయంగా కనిపిస్తోంది.

# ఘనంగా వై.యస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం వేడుకలు



సీతానగరం (రాయల్ జర్నలిజం) మండలంలోని చిన్న కొండెపూడి గ్రామం లో శనివారం వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అలాగే రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా జక్కంపూడి రామ్మోహన రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు.కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సి.జి.సి సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి పాల్గొన్నారు. ముందుగా జగన్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. అనంతరం ఉచిత దంత వైద్య శిబిరంలో నిర్వహించారు. ఈ శిబిరంలో 200 మంది విద్యార్థులు అలాగే 50 మంది పెద్దవారికి దంత వైద్యం పరీక్షలు నిర్వహించారు .అనంతరం వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలోవైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీపీ గుర్రం జోస్నా, జడ్పిటిసి చల్లమల్ల వెంకటలక్ష్మి,, పోలవరం వెంకట్రావు, కొండ్రపు ముత్యాలు,తదితరపార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎం పీ ఎస్ లో ఘనంగా గణిత విజ్ఞాన ప్రదర్శన




మండపేట(రాయల్ జర్నలిజం) ప్రపంచం గర్వించదగ్గ శాస్త్రవేత్త శ్రీనివాస్ రామానుజన్ భారతీయుడు కావడం భారతీయులందరికీ గర్వకారణమని మండపేట మండల విద్యా శాఖాధికారి నాయుడు రామచంద్రరావు అన్నారు. రామానుజన్ 137వ జయంతి నీ పురస్కరించుకుని మండపేట ఎంపీఎస్ విద్యా సంస్థల అధినేత వల్లూరి చిన్నారావు ఆధ్వర్యంలో స్కూల్లో నిర్వహించిన గణిత విజ్ఞాన ప్రదర్శనను ఆయన తిలకించి మాట్లాడారు. ఈ సందర్భంగా 5,6,7,8,9 తరగతుల విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టు లను ఆయన పరిశీలించి ప్రతీది క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. పలువురు విద్యార్థులను ఆయన అభినందించి కొనియాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలోనూ ఏదో ఒక సందర్భంలో ఖచ్చితంగా ఉపయోగపడేది గణితమేనని అన్నారు. ప్రతి ఒక్కరూ గణిత శాస్త్రం పై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అధినేత వల్లూరి చిన్నారావు,ప్రిన్సిపల్ గణేష్, గణిత ఉపాధ్యాయులు మార్నాల రాంబాబు, అప్పలబత్తుల నాగేంద్ర రామాచార్యులు, కొంపెల్ల శుభశ్రీ, వెదురుపర్తి సౌమ్య, బట్టు పావని తదితరులు పాల్గొన్నారు.

# సూర్య ఘర్‌లో ఆర్థిక స్వావలంబన వెలుగులు

- భావితరాలకు ఆరోగ్యకర పర్యావరణాన్ని వారసత్వంగా అందిద్దాం..
- 2025, మార్చి 31 నాటికి రెండు లక్షల ఇళ్లు సూర్య ఘర్‌లుగా మారాలి
- పథకం అమల్లో ఎన్‌టీఆర్ జిల్లాను నెం.1గా నిలపాలి
- లక్ష్య సాధనలో పొదుపు సంఘాల మహిళా శక్తి కీలక భాగస్వామ్యం కావాలి: జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




**విజయవాడ,:** దేశ ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా జిల్లాలోని ప్రతి ఇంటా సూర్యఘర్‌తో ఆర్థిక స్వావలంబన వెలుగులు నిండాలని, పథకాన్ని సద్వినియోగం చేసుకొని భావితరాలకు ఆరోగ్యకర పర్యావరణాన్ని వారసత్వ సంపదగా అందిద్దామన్నారు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.శనివారం నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో డీఆర్‌డీఏ, విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ, పట్టణ స్వయం సహాయక సంఘాల మహిళలకు పీఎం సూర్యఘర్ పథకంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ, సూర్యఘర్ పథకం ద్వారా అధిక రాయితీతో చాలా తక్కువ పెట్టుబడితో ఉచితంగా సౌర విద్యుత్‌ను పొందవచ్చని.. దీనివల్ల కుటుంబాలకు ఆర్థికంగా చేయూత లభించడంతో పాటు పర్యావరణ సమస్యలకు అడ్డుకట్ట వేయొచ్చన్నారు. 25 ఏళ్ల కాలంలో పథకం ద్వారా 1000 బిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి ద్వారా 720 మిలియన్ టన్నుల మేర కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాలను తగ్గించవచ్చంటే.. పర్యావరణం పరంగా ఈ పథకం ద్వారా ఎంత మేలు జరుగుతుందో, భూతాపానికి ఏమేరకు అడ్డుకట్ట పడుతుందో అర్థం చేసుకోవచ్చన్నారు. రూ. 2 లక్షల విలువైన 3 కేడబ్ల్యూ సోలార్ ప్యానెల్‌ను రూ. 78 వేల రాయితీతో ఇంటి పైకప్పుపై ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. రూ. 20 వేలు లబ్ధిదారు వాటాపోను మిగిలిన మొత్తాన్ని తక్కువ వడ్డీతో బ్యాంకు రుణంగా పొందొచ్చన్నారు. నాలుగైదేళ్లలోనే పెట్టిన పెట్టుబడి తిరిగి వస్తుందని, దాదాపు 20 ఏళ్ల పాటు ఉచితంగా విద్యుత్ పొందొచ్చన్నారు. మన అవసరాలకు సరిపడా మిగిలిన సౌర విద్యుత్‌ను గ్రిడ్‌కు ఇవ్వడం ద్వారా యూనిట్‌కు రూ. 2.09 ఆదాయం పొందొచ్చని, ఈ విధంగా గత మూడు నెలల్లో జిల్లాలో 500 సూర్య ఘర్ కనెక్షన్లకు విద్యుత్ సంస్థలు రూ. 22 లక్షలు చెల్లించాయని వివరించారు. ప్రస్తుతం జిల్లాలో 601 సూర్యఘర్ కనెక్షన్లు ఉన్నాయని.. వీటిని రెండు లక్షలకు చేర్చి పథకం అమల్లో జిల్లాను నెం.1గా నిలపాలని, ఇందులో పొదుపు విలువ, రూపాయి విలువ తెలిసిన స్వయం సహాయక సంఘాల మహిళా శక్తి కీలక భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అధికార యంత్రాంగం పరంగా అన్ని విధాలా సహాయసహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఓ చిన్న మొక్కే మహావృక్షంగా ఎదుగుతుందని.. మీరు వేసే ఓ చిన్న అడుగే సుసంపన్న సమాజ స్థాపనకు దోహదం చేస్తుందన్నారు. 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ పొందుతున్న ఎస్‌సీ, ఎస్టీ కుటుంబాలకు సూర్య ఘర్ పథకం కింద ఉచితంగా సౌర విద్యుత్ ప్యానెళ్ల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. సొంత ఇల్లు ఉండి, కరెంట్ కనెక్షన్ ఉన్నవారెవరైనా www.pmsuryaghar.gov.in ద్వారా సులభంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చని.. సమీప సచివాలయం లేదా విద్యుత్ కార్యాలయం వంటివాటిని సంప్రదించి కూడా వారి సహాయంతో రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చని వివరించారు. ప్రతిఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో భాగంగా సూర్యఘర్ పథకం కింద రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేశారు. పీపీటీ ద్వారా పథకం గురించి క్షుణ్నంగా వివరించారు. పథకానికి సంబంధించి మహిళలు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. కలెక్టర్ లక్ష్మీశ.. బ్యాంకులతో పాటు వివిధ శాఖల అధికారులతో కలిసి పథకం ప్రయోజనాలను వివరించే పోస్టర్లను ఆవిష్కరించారు. ప్రత్యేక కళాకారుల బృందం పథకం ప్రయోజనాలను వివరించడం ఆకట్టుకుంది.కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ ఎ.మురళీమోహన్, సూర్యఘర్ నోడల్ అధికారి ఎం.భాస్కర్, లీడ్ బ్యాంక్ యూబీఐ డిప్యూటీ రీజనల్ హెడ్ ఐఎస్ఎన్ మూర్తి, యూసీడీ పీవో వెంకటరత్నం, మెప్మా పీడీ సాయిబాబు, ఎల్‌డీఎం కె.ప్రియాంక, డీపీవో పి.లావణ్య కుమారి, ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ నవీన్, కెనరా బ్యాంకు డివిజనల్ మేనేజర్ వినీత, ఇండియన్ బ్యాంక్ డిప్యూటీ ఆర్ఎం రామారావు, కేడీసీసీ జీఎం రంగబాబు, బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్ఎం బంగార్రాజు, స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ అమలు భేష్

## సుపరిపాలన లక్ష్యంగా అందిస్తున్న మెరుగైన సేవలు: అర్జీల పరిష్కారంలో నాణ్యతకు ప్రాధాన్యం

## దీర్ఘకాల భూ సమస్యలకు రెవెన్యూ సదస్సుల్లో పరిష్కారం: కేంద్ర డిప్యూటీ సెక్రటరీ పార్థసారథి భాస్కర్

**విజయవాడ,**జిల్లాలో అమలవుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ సదస్సుల ద్వారా సమస్యలను పరిష్కరించి సుపరిపాలన అందించడం అభినందనీయమన్నారు డిపార్ట్మెంట్ ఆఫ్ అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్, పబ్లిక్ గ్రీవెన్స్ కేంద్ర డిప్యూటీ సెక్రటరీ పార్థసారథి భాస్కర్. దేశవ్యాప్తంగా ఈనెల 19 నుంచి 24 వరకు నిర్వహిస్తున్న సుపరిపాలన వారోత్సవాలలో భాగంగా "ప్రశాసన్ గావ్ కి ఓర్' ప్రచార కార్యక్రమంలో భాగంగా జిల్లాలో అమలు జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కారానికి సంబందించిన విధానాలను పరిశీలించడంలో భాగంగా కేంద్ర పరిపాలనా సంస్కరణలు మరియు ప్రజా ఫిర్యాదుల విభాగం డిప్యూటీ సెక్రటరీ పార్థసారథి భాస్కర్ శనివారం నగరంలోని కలెక్టరేట్ వీడియోకాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశతో సమావేశం అయ్యారు. సుపరిపాలన లక్ష్యంగా, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రభుత్వ పరంగా మెరుగైన సేవలు అందించడం అభినందనీయమని కేంద్ర డిప్యూటీ సెక్రటరీ పార్థసారథి భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ, జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం, పౌరులకు మెరుగైన సుపరిపాలన అందించడంలో భాగంగా ప్రతీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను (పిజిఆర్ఎస్) నిర్వహిస్తూ, జవాబుదారీతనం ఉండేలా సుపరిపాలన అందిసున్నామన్నారు. జిల్లాలో నిర్వహించే పిజిఆర్ఎస్ విభాగంలో రిసెప్షన్ ఇన్‌ఫర్‌మేషన్ కౌంటర్, రిజిస్ట్రేషన్ కౌంటర్లతో పాటు ప్రత్యేకంగా విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్దుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతీ సోమవారం నిర్వహించే పిజిఆర్ఎస్ తో పాటు అన్‌ల్కైన్, ముఖ్యమంత్రి ప్రజా వేదిక, కాల్ సెంటర్, పిజిఆర్ఎస్ ఇ%-%మెయిల్, తదితర మార్గాల ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు 16,806 ఆర్జీలను స్వీకరించగా వీటిలో 13,000కు పైగా పరిష్కరించడం జరిగిందన్నారు. వీటితో పాటు దీర్ఘాకాలంగా ఉన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నాయన్నారు. దీనిలో భాగంగా జిల్లాలోని 323 రెవెన్యూ గ్రామాలలో ఈనెల 6 తేది నుండి 2025 జనవరి 8 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సులలో సంబంధిత తహాశీల్థార్, సర్వేయర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, విఆర్‌వో హాజరై గ్రామాలకు సంబంధించిన రెవెన్యూ రికార్డులతో అక్కడిక్కడే రెవెన్యు సమస్యలను పరిష్కరిస్తున్నారన్నారు. ఇప్పటికే 172కు పైగా సదస్సులు పూర్తి చేశామని సదస్సులకు 11,304కు పైగా ప్రజలు హాజరై తమ సమస్యలను పరిష్కరించుకున్నారు. జిల్లా వ్యాప్తంగా 605 గ్రామ వార్డు సచివాలయాల ద్వారా ప్రధాన శాఖలకు సంబంధించి 463 ప్రభుత్వ సేవలను స్థానికంగా ప్రజలకు చేరువ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ కేంద్ర పరిపాలనా సంస్కరణలు మరియు ప్రజా ఫిర్యాదుల విభాగం డిప్యూటీ సెక్రటరీ పార్థసారథి భాస్కర్‌కు వివరించారు. రెవెన్యూ సదస్సులలో దీర్ఘకాలంగా ఉన్న సమస్యలను పరిష్కరించిన తీరును వివరిస్తూ.. విజయవాడ డివిజన్ రూరల్ మండలంలోని గూడవల్లిలో 15 సంవత్సరాలుగా జొన్నలగడ్డ మంగపతి, ఇతర రైతులకు సంబంధించి పరిష్కారం కాని దారి మార్గం వివాదాన్ని, నున్న గ్రామంలో 19 సంవత్సరాలుగా ఉన్న భుక్యా మంగా బాయి సమస్యకు సంబంధించి సరిహద్దులను పరిష్కరించి 21.11 ఎకరాల లబ్దిని చేకుర్చామని, పాతపాడుగ్రామంలో 18 సంవత్సరాలుగా బొల్లడ్ల రవి, గ్రామస్తులకు సంబంధించి వివాదాంగా ఉన్న స్మశానం సరిహద్దు సమస్యను, ఆదే గ్రామంలోని గత రెండు సంవత్సరాలుగా భీమిరెడ్డి శంకర్‌రెడ్డి ఇతరుకు సంబంధించి వివాదాంగా ఉన్న సరిహద్దు సమస్యను పరిష్కరించినట్లు జిల్లా కలెక్టర్ లక్ష్మీశ కేంద్ర డిప్యూటీ సెక్రటరీ పార్థసారథి భాస్కర్‌కు వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో ప్రజా సమస్యల పరిష్కారం, పౌరులకి మెరుగైన సుపరిపాలన అందించే క్రమంలో గత ఐదు సంవత్సరాలుగా 2019-24 కాలంలో " ప్రశాసన్ గావ్ కి ఒరే" కార్యక్రమాన్ని చేపట్టి ఈనెల 19 నుంచి 24 వరకూ ప్రశాసన్ గావ్ కి ఒరే క్యాంపెయిన్ మరియు గుడ్ గవర్నెన్స్ వీక్ విజయవంతంగా నిర్వహిస్తున్నామని కేంద్ర డిప్యూటీ సెక్రటరీ పార్థసారథి భాస్కర్ అన్నారు. తొలుత విజయవాడ రూరల్ గూడవల్లి సచివాలయం%-%1ను కేంద్ర డిప్యూటీ సెక్రటరీ పార్థసారథి భాస్కర్ సందర్శించి సచివాలయం ద్వారా అందుతున్న సేవలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి పి. జ్యోతి, ల్కైజన్ ఆఫీసర్ రామకృష్ణ ఉన్నారు.






# భూ సమస్యల పరిష్కారం కోసమే రెవిన్యూ సదస్సులు

## మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి



**ఒంగోలు,** భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందన్నారు మంత్రి. ఈ రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామీ పేర్కొన్నారు.శనివారం మర్రిపూడి మండలం, అయ్యపురాజుపాలెం గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సునకు మంత్రి డా. డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామీ హాజరై భూ సమస్యల పై వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించి సంబంధిత సమస్యల గురించి సవివరంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందన్నారు. ఎక్కువ శాతం అర్జీలు రెవెన్యూ, భూ సమస్యలపైనే వస్తున్నాయని, ఈ విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం, సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న ఉద్దేశ్యం తో రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. జిల్లాలోని అన్నీ రెవెన్యూ గ్రామాల్లో సదస్సులను నిర్వహిస్తామని చెప్పారు. అన్ని శాఖల అధికారులను



రెవెన్యూ సదస్సులవద్ద అందుబాటులో వుంచి తక్షణం పరిష్కరించ దగ్గ అర్జీలను పరిష్కరిస్తూ, తక్షణం పరిష్కారం చూపలేనివి నిర్దిష్ట గడువులోపు పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. వారసత్వంగా వచ్చిన భూ హక్కు సంబంధిత వారసులకు అందిచడమే లక్ష్య మన్నారు. జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో వున్న భూ సమస్యలకు పరిష్కారం చూపే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు నుండి జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో గ్రామ ప్రజల నుండి వచ్చిన అర్జీలకు రసీదు ఇవ్వడంతో పాటు ఆన్ లైన్ లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. వచ్చిన అర్జీల్లో సత్వరం పరిష్కారం చూపే అవకాసం వుంటే వెంటనే సంబంధిత అర్జీను పరిష్కరించడం, సత్వరం పరిష్కారం చూపలేకపోతే నిర్దిష్టమైన టైం లోపు పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ రెవెన్యూ సదస్సు లో కేవలం భూ సంబంధిత సమస్యలే కాకుండా ఇతర సమస్యలపై అర్జీలు వచ్చినా స్వీకరించడం జరుచున్నదన్నారు. కుల ధృవీకరణ, ఫ్యామీలి మెంబర్స్ సర్టిఫికేట్ కోసం వచ్చిన దరఖాస్తులను తక్షణం పరిశీలన చేసి పరిష్కరించడం జరుగుచున్నదన్నారు. జిల్లా వ్యాప్తంగా క్లీన్ ప్రకాశం, గ్రీన్ ప్రకాశం కార్యక్రమాన్ని గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నిర్వహించడం జరుగుచున్నదన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే కా కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రజలంతా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు.ఈ రెవెన్యూ సదస్సులో కనిగిరి ఆర్డిఓ కేశవర్ధన్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి మరియు ఎస్సి కార్పొరేషన్ ఈడి అర్జున్ నాయక్, సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మా నాయక్, తహశీల్దార్ నరసింహారావు, ఎంపిడిఓ జగదీష్,మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సీనియర్ జర్నలిస్ట్ రమణారావును జంగారెడ్డిగూడెం లోని ఆయన నివాసంలో పరామర్శించిన చింతలపూడి శాసనసభ్యులు రోషన్ కుమార్.

# ఉత్తరాంధ్రలో వర్షాలపై సీఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి :- అల్పపీడన ప్రభావంతో ఉత్తరాంధ్రలో కురుస్తున్న భారీ వర్షాలపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. సీఎంవో అధికారులు ఆయా జిల్లాల్లో ప్రస్తుత పరిస్థితులపై ముఖ్యమంత్రికి వివరించారు. కలెక్టర్లు, జిల్లా స్థాయిలో అధికారులు తీసుకుంటున్న చర్యలు, అప్రమత్తతపై వివరించారు. భారీ వర్షాలు ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు.. స్కూళ్లకు సెలవు ప్రకటించినట్లు సీఎంకు వివరించారు. కొన్ని ప్రాంతాల్లో పంటలు దెబ్బతిన్నాయని....వర్షాల అనంతరం పంటనష్టం వివరాలు సేకరించి రైతులకు సాయం అందేలా చూడాలని సీఎం అదేశించారు. భారీ వర్షాల సమాచారాన్ని ఎప్పటికిప్పుడు రైతులకు చేరేలా చూడాలని సూచించారు. అన్ని స్థాయిల్లో అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండి పనిచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లొస్తుండగా ప్రమాదం..

అమరావతి : సత్యసాయి జిల్లా మడకశిర మండలం బుల్ల సముద్రం దగ్గర ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీని మినీ టెంపో బస్సు ఢీకొన్న ఘటనలో చనిపోగా.. మరో 10మంది వరకు గాయపడ్డారు. శనివారం తెల్లవారుజామున రోడ్డుపై ఆగి ఉన్న లారీని మినీ టెంపో వ్యాన్ ఢీకొట్టింది. క్షతగాత్రులను వెంటనే బెంగళూరుకు తరలించారు. చనిపోయిన వారిని గుడిబండ, అమరాపురం మండలాలకు చెందినవారిగా గుర్తించారు. వీరంతా తిరుమల దర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘోరం జరిగింది.సత్యసాయి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మడకశిర మండలం బుల్లసముద్రం దగ్గర జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున ఆగి ఉన్న లారీని మినీ వ్యాన్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే చనిపోగా.. 10మంది వరకు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను బెంగళూరులోని ఆస్పత్రికి తరలించారు. ప్రమాద సమయంలో మినీ వ్యాన్‌లో 14 మంది ఉన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతులను గుడిబండ, అమరాపురం మండలాలకు చెందినవారిగా గుర్తించారు. వీరు తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.అనంతపురం జిల్లాలో మరో రోడ్డు ప్రమాదం జరిగింది. బెళుగుప్ప మండలం శ్రీరంగాపురానికి చెందిన తిమ్మప్ప వ్యక్తిగత పనుల కోసం బైక్‌పై బెళుగుప్పకు వెళ్లాడు. అక్కడ తన పనులు ముగించుకుని సొంత ఊరు శ్రీరంగాపురానికి తిరిగి వెళ్తుండగా నక్కలపల్లి గేట్ దగ్గర వరిగడ్డితో వెళుతున్న ట్రాక్టరు, బైక్ ఎదురెదురుగా వచ్చి ఢీకొనడంతో తిమ్మప్ప అక్కడికక్కడే చనిపోయాడు. ఈ మేరకు మృతుడి భార్య కళావతి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.మరోవైపు గోరంట్ల మండల పరిధిలోని పాలసముద్రం సమీపంలో నేషనల్ హైవేపై మరో ప్రమాదం జరిగింది. గోరంట్ల మండలంలోని కాటేపల్లికి చెందిన హరీష్ బైక్‌పై బెంగళూరు వెళుతుండగా.. వాహనం అదుపుతప్పి కిందపడటంతో తలకు తీవ్ర గాయంకాగా.. అక్కడికక్కడే చనిపోయారు. హరీష్ హిందూపురంలో భవన నిర్మాణ కార్మికుడిగా స్థిరపడినట్లు స్థానికులు చెబుతున్నారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.అనంతపురం జిల్లా కుందుర్పి మండలం వెంకటమ్మనహళ్లికి చెందిన గోవిందరెడ్డి బెంగళూరులో ఉంటున్నారు. ఆయనకు లక్ష్మీదేవి, జ్యోతిలు భార్యలు.. గోవిందరెడ్డి కొబ్బరి బోండాల వ్యాపారం చేస్తూ బెంగళూరులో ఉంటున్నారు. ఈ క్రమంలో తమిళనాడుకు చెందిన భాగ్యతో పరిచయం ఏర్పడగా.. ఇద్దరు సన్నిహితంగా ఉంటున్నారు. అయితే ఈ ఇద్దరు కుటుంబాల నుంచి సమస్యలు రావడంతో వీరు కర్ణాటకలోని పావగడకు వెళ్లి లాడ్జిలో ఉన్నారు. వీరు ఆ సమీపంలోనే కొండ ప్రాంతానికి వెళ్లి మద్యంలో విషం కలుపుకుని తాగారు.. కొన ఊపిరితో ఉండగా.. స్థానికులు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా.. ఇద్దరిని ఆస్పత్రికి తీసుకెళ్లగా చనిపోయారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఏపీలో ప్రభుత్వ టీచర్లకు న్యూ ఇయర్ గిఫ్ట్.. వారికి మాత్రమే ఛాన్స్, కీలక నిర్ణయం

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మున్సిపల్ టీచర్లకు తీపికబురు చెప్పింది. ఈ మేరకు కీలక ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా పురపాలక పాఠశాలల్లో టీచర్ల ప్రమోషన్ల ప్రక్రియను తిరిగి ప్రారంభించింది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ాా+ు పోస్టులకు అర్హులైన సెకండరీ గ్రేడ్ టీచర్ల లిస్టును ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంది. ఉపాధ్యాయులు ఈ విషయాన్ని గమనిం చాలని.. శనివారం సాయంత్రం లోపు ఒకవేళ ఏవైనా అభ్యంతరా లను తెలియజేయాలని సూచించారు.ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ స్కూళ్లలో పనిచేసే ఉపాధ్యాయులకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. ఈ మేరకు ఉపాధ్యాయుల పదోన్నతుల (ప్రమోషన్ల) ప్రక్రియను పాఠశాల విద్యాశాఖ పునఃప్రారంభించింది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తం గా స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు అర్హులైన సెకండరీ గ్రేడ్ టీచర్ల జాబితాను అధికారులు ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకొచ్చారు. అయితే శనివారం సాయంత్రం మూడు గంటలలోపు ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని జిల్లా విద్యాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఉపాధ్యాయులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. మొత్తం మీద న్సిపల్ స్కూళ్లలో టీచర్లకు తీపికబురు అందింది.అంతేకాదు ఇటీవల ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. మున్సిపల్ పాఠశాలల్లో కారుణ్య నియామకాలకు లైన్ క్లియర్ చేసింది. రాష్ట్రంలో మున్సిపల్ ఉపాధ్యాయులకు సంబంధించిన కారుణ్య నియామకాల అమలుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. కారుణ్య నియామాలకు సంబంధించి.. అన్ని జిల్లాల్లో అనారోగ్యానికి గురైన, మరణించిన ఉపాధ్యాయుల కుటుంబసభ్యుల దరఖాస్తులపై చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,114 పురపాలక పాఠశాలల్లో టీచర్లకు ఈ నిబంధనలు వర్తిస్తాయని ప్రభుత్వం ఉత్తర్వులో తెలిపింది.మరోవైపు రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ గురుకులాలకు సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గురుకులాల్లో మరమ్మతులు, నిర్వహణ ఖర్చుల కోసం రూ.7.81 కోట్ల విడుదల చేసింది. ఈ మేరకు ప్రభుత్వం పరిపాలన అనుమతు లిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ఈ నిధులతో సాంఘిక సంక్షేమ గురుకులాల్లోని.. ఫ్లోరింగ్, శ్లాబ్, విద్యుత్తు, మరుగుదొడ్లు, తాగునీటి పైపులు, తలుపులు, కిటికీలకు మరమ్మతులు చేపడతారు. రాష్ట్రవ్యా ప్తంగా మొత్తం 73 గురుకులాల్లో ఈ సమస్యలు ఉన్నట్లు గుర్తించిన ప్రభుత్వం.. వెంటనే ఈ మరమ్మత్తు చేసేందుకు రూ.7,81 కోట్లు విడుదల చేసింది.ఇదిలా ఉంటే.. పాఠశాల సముదాయాలను ఆట స్థలాలు, ప్రయోగశాలలు ఇతరత్రా సౌకర్యాలు ఉన్నచోటే ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయ సంఘాలు కోరాయి. అలాగే పాఠశాల సముదాయాల ఏర్పాటుపై అభ్యంతరాలు స్వీకరించడం హర్షాన్ని వ్యక్తం చేశారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లోనూ సముదా యాల ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సముదాయాలు బోధన, అభ్యసన సామాగ్రి తయారీ పరిశ్రమలుగా ఉండాలి అన్నారు.

# ఏపీ రైతుల అకౌంట్‌లలోకి డబ్బులు.. సీఎం చంద్రబాబు ఆదేశాలు, ఇకపై గంటలోనే!



అమరావతి :ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల కోసం కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆయన కృష్ణా జిల్లా గంగూరు, ఈడ్పుగల్లులో పర్యటించారు.. అక్కడ ధాన్యం సేకరణను స్వయంగా పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. ఈ మేరకు అధికారులకు ధాన్యం సేకరణ విషయంలో చంద్రబాబు కీలక సూచనలు చేశారు. ఎక్కడ తప్పు జరిగినా ఉపేక్షించేది లేదని చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం సేకరణలో చిన్న తప్పు జరగడానికి కూడా వీల్లేదన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు. ఐవీఆర్ఎస్ ద్వారా రైతుల నుంచి అభిప్రాయాలు సేకరిస్తానని కూడా చెప్పారు. సీఎం చంద్రబాబు కృష్ణా జిల్లాలో పర్యటించారు.. పెనమలూరు నియోజకవర్గంలో గంగూరు, ఈడ్పుగల్లు వెళ్లి అక్కడ రైతు సేవా కేంద్రాల దగ్గర ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడ స్వయంగా సిబ్బంది, రైతులు, అధికారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం సేకరణ విషయంలో ఎక్కడ తప్పు జరిగినా కఠిన చర్యలు తప్పవని అధికారుల్ని హెచ్చరించారు.ధాన్యం సేకరణకు సంబంధించి.. గతంలో రైతులకు నెలల తరబడి డబ్బులు ఇవ్వకుండా వేధించారన్నారు చంద్రబాబు. కూటమి ప్రభుత్వం రైతులు ధాన్యం విక్రయించిన 48 గంటల్లోనే డబ్బుల్ని బ్యాంక్ అకౌంట్‌లో వేయాలని టార్గెట్ పెట్టుకున్నామని.. కానీ అంతకంటే ముందుగానే డబ్బులు ఇస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 3.13 లక్షల మంది రైతులకు రూ.4,733 కోట్లను 48 గంటల్లోనే రైతుల అకౌంట్‌లలో జమ చేశామన్నారు. అయితే వీరిలో 90శాతంమందికిపైగా 24 గంటల్లోనే డబ్బులు ఇచ్చామన్నారు. రైతులు ధాన్యాన్ని రైస్ మిల్లులో అప్పగించిన గంటలోనే బ్యాంక్ అకౌంట్‌లో డబ్బులు జమ చేసేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు.అధికారులు పంట వివరాల నమోదు నుంచి దిగుబడి అంచనా, ధాన్యం సేకరణకు వరకు మరింత పారదర్శక విధానాలను అనుసరించాలని సూచించారు చంద్రబాబు. అలాగే ఆధునిక సాంకేతికను జోడించి మరింత దిగుబడి పెంచేలా చేయాలని వ్యవసాయశాఖ అధికారులకు సూచనలు చేశారు. రైతులు కూడా ఒకే రకమైన పంటను ఎక్కువ మంది సాగు చేయడ కంటే ముందు.. వినియోగం ఎంతనేది ఆలోచించకపోతే నష్టపోతా మన్నారు. రాబోయే రోజుల్లో ఏ పంటలు సాగు చేస్తే లాభం అనేది సూచిస్తామన్నారు.. ఈ విధానాన్ని అందుబాటులోకి తెస్తామన్నారు. తాను ఇకపై ధాన్యం కొనుగోళ్లను పరిశీలించడానికి ఆకస్మికంగా వస్తానన్నారు. ఎక్కువమంది రైతులు తేమశాతం వల్ల రైతు సేవా కేంద్రం, మిల్లుల దగ్గర తేమశాతంతో ఇబ్బంది పడుతున్నట్లు చంద్రబా బుకు చెప్పారు. అయితే చంద్రబాబు అధికారుల్ని పిలిచి తేమ శాతం ఎలా నమోదు చేస్తారో ప్రత్యక్షంగా చూశారు. అయితే ఆర్ఎస్కేలో 14.2శాతం వచ్చిన తేమశాతం.. రైస్ మిల్లులో 14.6గా ఎందుకు వచ్చిందని చంద్రబాబు ప్రశ్నించారు. ఇలా తేడా రావడానికి వీల్లేదని.. సేవా కేంద్రంలో నమోదు చేసి రశీదు ఇచ్చిన తర్వాత మిల్లులో కూడా అదే రావాలన్నారు ముఖ్యమంత్రి. ఒకవేళ యంత్రంలో లోపాలు పెట్టి తేడా చూపించి రైతుల్ని మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతుకు దిగుబడి ఎంత వస్తుందో నమోదు చేయాలని.. ఒకవేళ ఎవరి దగ్గరైనా పంట బాగా పండితే సాగు పద్ధతులు ఏంటో తెలుసుకోవాలని సూచనలు చేశారు.

# శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల తేదీ ఫిక్స్.. ఎప్పటి నుంచంటే..



అమరావతి :శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల తేదీలు ఖరారయ్యాయి. ఫిబ్రవరి 19 నుండి మార్చి1 వరకు నిర్వహించనున్నారు. 11రోజులపాటు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై శుక్రవారం శ్రీశైలం కార్యనిర్వాహణ అధికారి ఎం.శ్రీనివాసరావు దేవస్థానం, ఇంజనీరింగ్ అధికారులతో పర్యవేక్షకులు, వైదిక కమిటీతో ప్రాథమిక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక తహశీల్దార్ కె.వి.శ్రీనివా సులు, అటవీశాఖ రేంజ్ అధికారి సుభాష్ రెడ్డి, మండల ప్రాథమిక వైద్యశాల వైద్యురాలు డా.ఆర్.శ్రీవాణి, స్థానిక పోలీస్ స్టేషన్ ఎ.ఎస్.ఐ బి.సి.గురువయ్య, దేవస్థానం వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న అపోలో వైద్యులు డా.టి. శశిధర్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో ముందుగా గత సంవత్సరపు మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై రూపొందించిన డాక్యుమెంటరీ ప్రదర్శించారు.అనంతరం కార్యనిర్వ హణాధి కారి ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ..జిల్లా యంత్రాంగ సహాయ సహకారాలతో మహాశి వరాత్రి బ్రహ్మోత్సవాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్క ఉద్యోగి కూడా భక్తుల సౌకర్యాల పట్ల పూర్తి శ్రద్ధవహించాలని కోరారు. ముఖ్యంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అన్ని విభాగాల వారిని ఆదేశించారు. అన్ని విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, ఆయా విభాగాల పరంగా చేపట్టాల్సిన చర్యలకు తగు ముందస్తున్న ప్రణాళికలను రూపొందించాలన్నారు. అనుగుణంగా ఏర్పాట్లలో నిమగ్నం కావాలన్నారు. అన్ని ఏర్పాట్లు కూడా ఫిబ్రవరి మొదటివా రం చివరిలోగానే పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 19వ తేదీ ప్రారంభమవుతున్నప్పటికీ, ముందస్తుగానే భక్తులు క్షేత్రానికి చేరుకుంటారని చెబుతూ అన్ని ఏర్పాట్లు కూడా ముందస్తుగా పూర్తికావడం తప్పనిసరి అన్నారు. దేవస్థానం ఉద్యోగులందరూ కూడా సమర్థవంతంగా విధులు నిర్వహించి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. దేవస్థానం అన్ని విభాగాలు కూడా సమిష్టిగా పరస్పర సమన్వయంతో ఉత్సవ నిర్వహణలో విధులు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా గత సంవత్సరం కంటే కూడా ప్రతీచోటకూడా అవకాశం మేరకు 20శాతం నుంచి 30శాతం దాకా అదనపు ఏర్పాట్లు ఉండాలన్నారు.ఇక మహా శివరాత్రి రోజైన ఫిబ్రవరి 26న జరిగే ప్రభోత్సవం, పాగాలంకరణ, బ్రహ్మోత్సవ కల్యాణం, ఆ మరునాడు జరిగే రథోత్సవం తదితర కార్యక్రమాలకు సంబంధించి తగు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలన్నారు. అనంతరం పాదయాత్రతో వచ్చే భక్తుల సౌకర్యార్థం నాగలూటి, పెద్దచెరువు, భీమునికొలను, కైలాసద్వారం, సాక్షిగణపతి మొదలైన చోట్ల చేయవలసిన ఏర్పాట్ల గురించి చర్చించారు. అటవీశాఖ సహకారముతో నడకదారిలో వచ్చే భక్తులకు ఆయా ఏర్పాట్లను కల్పించాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. ముఖ్యంగా శివదీక్షా భక్తులకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు, జ్యోతిర్ముడి సమర్పణకు చేయాల్సిన ఏర్పాట్లు మొదలైనవాటి గురించి పలు ఆదేశాలు జారీ చేశారు.

# రెండు రాష్ట్రాల మధ్య ముదిరిన వివాదం.. రచ్చకు కారణం ఏంటంటే..?




న్యూఢిల్లీ : దక్షణాదిన మరో రెండు రాష్ట్రాల మధ్య వివాదం ముదురుతోంది. ఇప్పటిదాకా తమిళనాడు కర్ణాటక మధ్య కావేరి జలాల విషయంలో పచ్చగడ్డి వేస్తే భగ్గుమన్న పరిస్థితి నెలకొని ఉన్న విషయం తెలిసిందే..! తాజాగా తమిళనాడు కేరళ మధ్య మరో వివాదం రాజుకుంది. కొద్ది నెలలుగా రెండు రాష్ట్రాల మధ్య మొదలైన సమస్య, ఇప్పుడు కేంద్రం దాకా వెళ్లింది. ఇంతకీ కేరళ తమిళనాడు మధ్య మొదలైన ఆ రచ్చకు కారణం ఏంటో తెలుసుకుందాం..!ప్రపంచవ్యాప్తంగా ప్రమాదకరంగా మారుతున్న విషయం ఏంటంటే మెడికల్ వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ పడేయడం. ఆసుపత్రిలో చికిత్స అనంతరం మిగిలిపోయిన మందులు, సర్జరీ తర్వాత తొలగించిన మానవ అవయవాలు.. ఆయా ఆసుపత్రుల యాజమాన్యాలు వాటిని డిస్పోజ్ చేసేందుకు పలు ఏజెన్సీలకు కాంట్రాక్టులు ఇస్తుంటాయి. అయితే ఆ ఏజెన్సీలు మెడికల్ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వదిలేసి చేతులు దులిపేసు కుంటూ కాసులు దండుకుంటున్నాయి. అలాగే మరికొన్ని ఆస్పత్రులు నేరుగానే ఇలాంటి వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడేస్తుంటాయి.ఇప్పుడు ఇదే అంశమై రెండు రాష్ట్రాల మధ్య వివాదం మొదలై రచ్చకు దారితీసింది. కేరళ నుంచి మెడికల్ వేర్దాలు తమిళనాడులోని పలుచోట్ల వదిలేసి వెళ్లిపోవడం చాలా రోజులుగా జరుగుతుంది. కేరళలోని తిరువనంతపురం రీజినల్ క్యాన్సర్ సెంటర్ కు చెందిన ప్రమాదకరమైన వైద్య వ్యర్థాలను తిరునల్వేలి జిల్లాలోని కొడెక్క నల్లూరు నడుక్క నల్లూరు, పాలవూరు కొండనగరం ప్రాంతాల్లో పడేసి వెళుతున్నట్లు స్థానికులు గుర్తించారు. పలుమార్లు అడ్డు చెప్పినా, ఏం పట్టనట్లు యథావిధిగా వ్యర్థాలను వదిలి వెళ్తున్నారు.ఈ విషయంపై స్థానికుల్లో చాలా రోజులుగా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. సరిహద్దులో ఉన్న ఈ ప్రాంతాల్లో నిత్యం ఇదే విధంగా ఆసుపత్రి నుంచి వ్యర్థాలు పడేసి వెళ్లడంపై అనారోగ్యానికి కారణమవుతుందని స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా ఆందోళనలు చేపట్టాయి. చాలా రోజులుగా జరుగుతున్న ఈ విషయంపై తమిళనాడు ప్రభుత్వం కూడా స్పందించి, కేరళ ప్రభుత్వానికి అనేక సందర్భాల్లో ప్రస్తావించింది. అయినా మెడికల్ వ్యర్థాలను పడేయడం అనేది జరుగుతూనే ఉంది. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి కేసులు నమోదు చేసి విచారణ మొదలుపెట్టారు.మరోవైపు గ్రీన్ ట్రిబ్యునల్ బోర్డు కూడా ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకుని మూడు రోజుల్లో వ్యర్థాలను తొలగించాలని కేరళ రాష్ట్ర కాలుష్య నియంత్ర మండలిని ఆదేశించింది. డిసెంబర్ 23 లోగా ఈ అంశంపై నివేదిక ఇవ్వాలని ప్రభుత్వాన్ని ట్రిబ్యునల్ ఆదేశించింది. ప్రమాదకరమైన వైద్య వ్యర్థాలను ఇలా పడేసి వెళ్లడంపై చెరువు అనంతపురం క్యాన్సర్ ఇన్సిస్టిట్యూట్‌పై చర్యలు తీసుకోవాలని కేరళ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కు తమిళనాడు ప్రభుత్వం ఇప్పటికే ఫిర్యాదు చేసింది.గ్రామీణ ప్రాంతాలకు సమీపంలో వ్యర్థాలు వేయడంతో స్థానికులు రోగాల పాలవుతున్నారు. అటు అటవీ ప్రాంతంలో ప్రమాదకరమైన వ్యర్థాలను పడేయడంతో వన్యప్రాణులకు సైతం ప్రమాదం ఏర్పడుతోంది. ఇదే విషయమై తమిళనాడు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కేరళ ప్రభుత్వం తీరుపై సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు కూడా ఫిర్యాదు చేసింది. కేరళ నుంచి తమిళనాడులో వ్యర్థాలను పడేసిన అంశంపై అన్ని ఆధారాలు ఉండడంతో కేరళ ప్రభుత్వం దీనిపై గట్టిగా మాట్లాడలేని పరిస్థితి. చెరువు అనంతపురం క్యాన్సర్ ఇన్సిస్టిట్యూట్ చేసిన నిర్లక్ష్యానికి కేరళ ప్రభుత్వం సమాధానం చెప్పుకునే పరిస్థితి రావడంతో కేరళలో విపక్షాలన్నీ ప్రభుత్వం తీరును తప్పు పడుతున్నాయి.


రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# Philippines: The broken promise of democracy

The resurgence of the Marcoses, the entrenchment of the Aquinos, and the dominance of families like the Dutertes show the enduring grip of oligarchy The 1987 Philippine Constitution, crafted in the aftermath of the 1986 People Power Revolution, was supposed to mark the dawn of a new democratic era. The ousting of Ferdinand Marcos Sr., after decades of corruption, repression, and dynastic rule, was a victory for the Filipino people, or so they were told. Yet, the Constitution, supposedly a tool for dismantling the oppressive old order, contains a glaring, unimplemented clause: Article II, Section 26, which bans political dynasties. Nearly four decades later, this promise remains a cruel joke, the prohibition nothing more than a symbol of a nation shackled by its feudal past. Political dynasties thrive unabated, and the Philippines remains trapped in a cycle of oligarchy, where power is passed down like a family heirloom, not earned through democratic means.The rise of Corazon Aquino, the "hero" of People Power, has proven to be a double-edged sword.While she restored democracy in name, she failed to eradicate the dynastic forces that had long plagued the country. Instead of dismantling the Marcos empire and the dynasties that thrived in its wake, Aquino's presidency paved the way for a new set of ruling families to stake their claim on the throne. The irony is staggering: Aquino, the symbol of resistance to Marcos, was unable to disarm the very forces that helped prop up the dictatorship. Her administration's failure to enact meaningful reform paved the way for the Marcos family's return to power, with Ferdinand "Bongbong" Marcos Jr.'s rise in 2022 exposing the unyielding grip of dynastic politics, illuminating the eternal truth behind the words of José Rizal, a true revolutionary executed by the Spanish in Manila: "The Filipino is not a slave of the Spanish Government. He is a slave of his own people."The Marcoses, who plundered billions from the nation's coffers, are not the only ones to have manipulated the system to their advantage.Under Cory Aquino, the promise of land reform was shattered, epitomised by the Mendiola Massacre of 1987, where farmers demanding land reform were gunned down. The Aquino family, despite their image as the champions of democracy, have blood on their hands, betraying the very people they claim to defend. The hypocrisy of the political elite is staggering, with families like the Marcoses and the Aquinos using their histories of violence and corruption as stepping stones to further entrench their power. But the Aquino-Marcos rivalry is only the tip of the iceberg. In Mindanao, the Duterte family's hold on power predates Rodrigo Duterte's presidency, with a history of death squad killings and iron-fisted rule. As mayor of Davao City, Duterte ruled with an iron fist, silencing dissent and using extrajudicial executions to rid the streets of perceived enemies.His presidency, marked by a brutal war on drugs that left thousands dead, further entrenched the dynastic system, where political power is synonymous with violence and impunity. Duterte's rise to the highest office in the land was not a victory for the people, but for a political family that used populist rhetoric to cloak its real agenda: maintaining a stranglehold on power.The Macapagal-Arroyo family, meanwhile, turned corruption into an art form. Gloria Macapagal-Arroyo's presidency was marred by scandal after scandal—from the "Hello Garci" election fraud to the NBN-ZTE broadband deal, which saw billions in kickbacks siphoned off to the ruling elite. Despite the overwhelming evidence of corruption, she escaped any lasting accountability, a reflection of the Philippines' toxic political culture where the powerful are above the law.Like so many others, she found ways to use the machinery of the state to protect her interests.The brutality of the Philippines' political system is not just figurative. The 2009 Maguindanao Massacre, orchestrated by the Ampatuan clan, remains the deadliest attack on journalists in history. Fifty-eight people, including 32 journalists, were slaughtered in cold blood in a bid to eliminate electoral competition.And yet, despite the horrific nature of the crime, justice has been slow and incomplete, as political dynasties use their influence to shield themselves from the consequences of their actions.In regions like Cebu and Ilocos Norte, political dynasties such as the Osmeñas, Garcias, and Fariñases manipulate elections and use their wealth to maintain control, treating public office as their domain. This cycle of violence and impunity, where the ruling class prioritises their interests, extends to the economic realm, with families like the villagers growing their wealth through political power. The system persists due to cultural deference to family authority, weak institutions, and pervasive poverty, with voters often coerced into supporting the very dynasties that sustain their suffering.Foreign powers, particularly the United States, have long been complicit in this system. During the Marcos era, the US provided crucial support to a regime known for its human rights abuses, all in the name of anti-communism. This foreign patronage emboldened the Marcoses and set a dangerous precedent for other dynasties, who continued to seek validation and support from foreign powers. The interplay between domestic power struggles and international interests further deepens the fractures within the Philippines, exacerbating the country's internal divisions.The Philippines' educational system, which fails to foster critical thinking or civic engagement, ensures that the cycle of dynastic rule will continue. Schools produce citizens ill-equipped to challenge the status quo, while the media, often co-opted by powerful families, serves to protect the interests of the elite. Social media, too, has become a tool for dynasties to spread propaganda, rehabilitate their tarnished images, and silence critics.The current political spectacle centred around Vice President Sara Duterte's public threats against President Marcos, is a stark reminder of how fragile the Philippines' democracy truly is. The alliance between the Marcoses and the Dutertes, forged during the 2022 election, is now on the brink of collapse. What once seemed like a partnership between the North and south's ruling classes has devolved into a bitter feud, exposing the cracks in a political system built on corruption, nepotism, and violence.This is not a battle for the people's interests, but a struggle for control between two families, each vying for supremacy in a system that has failed its citizens.This feud is not just political—it has geopolitical ramifications. Marcos' pivot towards the US and his opposition to China's claims in the South China Sea have reignited regional tensions, while Duterte's pro-China stance during his presidency deepened divides within the Filipino elite.This divergence in foreign policy has intensified the rift between the Marcos and Duterte families, as they seek to align themselves with opposing global powers.The Philippines, caught between these imperial rivalries, faces not only internal political decay but external pressures that threaten to destabilise the nation further.As the midterm elections approach, this dynastic battle threatens to unravel whatever semblance of governance remains. Marcos seeks to consolidate power, while Sara Duterte faces the looming threat of impeachment. Yet, the Duterte family's influence, particularly in Mindanao, ensures that this battle will not stay within the confines of parliament. The streets could erupt, worsening societal divides.


# Revisiting the Places of Worship Act

The Places of Worship Act, 1991, was enacted to maintain the religious status of sites as of August 15, 1947 but there is misunderstandings about its purposeHow the Places of Worship Act (1991) is being dealt with at present is due to many not being aware of how and why the Act came about. Evidently, the then Prime Minister PV Narasimha Rao (1991-96) in his heart of hearts was a staunch Hindu. He was anxious to contribute to help solving the then existing—or festering—problem at Ayodhya. Most developments that took place at the Janmasthan on December 6, 1992, spoke of Rao's silent participation in the cause of Ram Lalla.The most clinching evidence of the Prime Minister's contribution was indicated by the facts when I left Ayodhya on that momentous day. It was 5:45 pm; all the three domes of the Babri edifice had been brought down. All the ten walls were still standing and so was the rest of the structure. Soon after we sat in our car to proceed to Lucknow, my companions and I heard on the transistor radio that the Uttar Pradesh government of then chief minister Kalyan Singh had been dismissed by the Centre, and Governor's rule imposed.That meant whatever was done thereafter was the handiwork directed by someone at the Centre. At the Centre, even the then-home secretary Madhav Godbole is on record saying that he did not know a thing about what was happening and had learnt about it only through the radio and television.This author has not met not knows anyone who has claimed that he has seven even a photograph of the edifice walls without their domes. At 10 pm that very night, PM Narasimha Rao addressed the nation on television, wherein he assured the people of India that he would rebuild the Babri Masjid as soon as possible. This gave the impression that the entire edifice had been destroyed. The walls were tall and thick as was the style of the architecture of the 16th century. The chabutara around the walls was also solid and tall, apart from being large. Even the domes, which had been the most vulnerable part of the structure, took selected men of the Uttar Pradesh Public Works Department (PWD) to bring them down, an endeavour that began in the morning and lasted till 4:30 pm when the last dome fell. I came to know that they were men of the PWD, from two of the five photographers whose cameras had been smashed and they beaten up and left with bleeding faces.The photographers thought they were obliging the karsevaks, whereas for government servants, being photographed would have cost them their jobs.lady IPS officer who was second-in-command at Ayodhya on that day, in answer to my query told me later that the police had instructions not to intervene unless lives were in danger; presumably, not property. She assured me that there were 15,000 paramilitary personnel in readiness at Faizabad, just 4 km away. Incidentally, she added there were consummate numbers of bulldozers in the nearby vicinity, along with their operators. Evidently, all these preparations were deployed to see the end



of the Babri edifice over the next 60 hours. Indeed, an enormous thing to accomplish, in such a short time. All this happened under Central rule. To restate, the Kalyan Singh government was nowhere in power after 5:45 pm on December 6. It is only after being aware of these facts can one appreciate the need for the Places of Worship Act. PM Rao, being a Congressman, had to preserve his 'secular' image.The abovementioned legislation implies how much the Rao government cared to protect the character of every place of worship as it existed on August 15, 1947. Ayodhya had to be the exception as it was then an object of litigation in the Supreme Court of India. Normally, while legislating, it is taken for granted that anything sub judice has its own rules. But Ayodhya was clearly brought under a provision of being excluded from the ambit of the Act, presumably because it was sub judice.Nevertheless, it was specifically kept out; in fact, it was a separate clause if the Act. Consequently, when being dealt with in the courts, never was Ayodhya, particularly the Janmasthan, mentioned even once in the context of the Places of Act.The thrust of this submission is that this act need not be taken seriously. What this statement means is that a legitimate difference must be made between genuine places of worship and those edifices or structures that are the outcome of dacoity. There are edifices that were either directly converted from temples to mosques like the Adhai Din Ka Jhopda, about a furlong away from Ajmer Sharif. Three temples were confined into one within 60 hours, or two-and-a-half days, so that the invader Mohammad Ghori would be able to pray there on his return from the decisive Second Battle of Tarain in 1192 AD.There was no time to erase the Hindu structure. The pristine design has survived till this day. There are many such examples until the Lodi Dynasty conquered north India. Evidently, these Afghans had brought some architects with them, who built a significant number of buildings, including mosques.How can the courts refuse to hear and try a case when someone petitions against daylight dacoity of a temple, which is either converted immediately like the one described above in Ajmer, or brought down and rebuilt like the Jama Masjid in Ahmedabad? Surely, dacoities can't be condoned out of hand? On the other hand, genuine cases of mosques having become victims of Hindu mischief can be kept out of the courts under the Places of Worship Act.

# ED Files Money Laundering Case Against KT Rama Rao Over Formula-E Payments



The Enforcement Directorate (ED) has initiated a money laundering case against KT Rama Rao (KTR), Telangana Minister and BRS leader, over alleged financial irregularities related to the Formula-E race held in Hyderabad. This follows an investigation by the Telangana Anti-Corruption Bureau (ACB) concerning the same matter.Earlier today, the Telangana High Court granted KTR interim relief, directing the ACB to refrain from arresting him until December 30, 2024. The court's order followed KTR's petition to quash the FIR filed against him. The matter is scheduled for further hearings next week.The case centres on payments made to conduct the Formula-E race in Hyderabad under the previous regime. Some of these payments allegedly involved foreign currency transactions that were made without the required approvals. According to the ACB, these payments were processed without obtaining the necessary clearances, leading to the current investigation into potential corruption.KTR is named as the prime accused in the FIR, with senior IAS officer Arvind Kumar and retired bureaucrat BLN Reddy also listed as co-accused. The charges against them include violations under the Prevention of Corruption Act, criminal breach of trust, and conspiracy under the Indian Penal Code (IPC). The FIR further alleges that Arvind Kumar signed an agreement for the Formula-E event without the necessary authorization and approved a ?55 crore payment, most of which was in foreign currency,Earlier this year, the state government sought clarification from Arvind Kumar regarding the agreement and the ?55 crore payment for the Formula-E race. The issue escalated when Formula-E cancelled the Hyderabad E-Prix, citing a breach of contract by the new Telangana government. The race, which was initially scheduled for February 10, 2025, was ultimately called off, intensifying the controversy.This case has raised concerns about the transparency of the processes involved in organizing major international events. The involvement of senior Telangana government officials has brought attention to the handling of public funds and the approval mechanisms for such events.This ongoing investigation is expected to have significant implications for governance and financial oversight in the state. As the case unfolds, further developments are anticipated, and the investigation will likely continue to garner public and political scrutiny.

# Pushing MPs Isn't 'Mardangi': Kiren Rijiju Criticizes Rahul Gandhi Over Parliament Scuffle

In a recent escalation of political tensions, Union Minister Kiren Rijiju took aim at Congress leader Rahul Gandhi for his involvement in a physical altercation with BJP MPs during a protest outside Parliament.The incident, which unfolded on the final day of the Winter Session, involved Gandhi, a black belt in Aikido, allegedly pushing two BJP MPs, leading to a heated confrontation between lawmakers from the NDA and INDIA blocs.The scuffle occurred as MPs from both sides jostled to enter the House amid competing protests regarding the treatment of BR Ambedkar. The altercation resulted in two BJP MPs being injured and hospitalized, with the BJP accusing Gandhi of pushing them to gain entry into Parliament. Gandhi, on the other hand, claimed that BJP MPs had blocked his entry and physically threatened him. He later suggested that the BJP was attempting to divert attention from the ongoing Adani Group investigations by making false allegations. Rijiju condemned the incident, noting that physical confrontations in Parliament were deeply regrettable. He pointed out that while heated exchanges and confrontations have been a part of Parliament since 1952, incidents that lead to physical harm and police action should never happen. In a pointed remark, Rijiju asked, “Have you learned karate, kung fu, to beat other MPs?” This comment was made in reference to Gandhi's martial arts background, suggesting that such skills should not translate into violence within Parliament.The scuffle overshadowed the last day of the Winter Session, forcing Speaker Om Birla to adjourn the Lok Sabha abruptly after just three minutes, with no customary summary of the session’s achievements. This sudden closure highlighted the deepening divide between the ruling National Democratic Alliance (NDA) and the opposition, as well as the continued political friction that has marked recent Parliamentary sessions. The productivity of the Lok Sabha during the Winter Session plummeted to 58%, a significant dip compared to usual standards.

# Bangladesh: Eight Idols Vandalised In Three Hindu Temples Across Country



Eight idols across three Hindu temples were vandalised in Bangladesh earlier this week, news agency PTI reported, citing local media.Five idols were damaged in Dinajpur, while three idols in two temples were targeted in Mymensingh. Two individuals have been arrested in connection with the incidents.Monks take part in a rally on the occasion of Vijay Diwas to protest against the alleged atrocities over Hindu minorities in Bangladesh in Kolkata Monday Dec 16 2024Monks take part in a rally on the occasion of 'Vijay Diwas', to protest against the alleged atrocities over Hindu minorities in Bangladesh, in Kolkata, Monday, Dec. 16, 2024.This act of vandalism marks the latest in a series of attacks against the minority Hindu community in Bangladesh.

**Incidents in Mymensingh**

In the Haluaghat sub-district of Mymensingh, three idols from two temples were vandalised on Thursday and Friday.Abul Khayer, Officer-in-Charge (OC) of Haluaghat Police Station, stated: "Miscreants ransacked two idols of Bonderpara Temple in the Shakuai union of Haluaghat," as reported by PTI.Another idol was vandalised at the Polashkanda Kali Temple in the Beeldora union of the same district. The police arrested a 27-year-old resident of Polashkanda village, Alal Uddin, for his alleged involvement. During interrogation, Uddin confessed to the crime, PTI reported. He was subsequently presented before a Mymensingh court, which remanded him to jail.

**Incidents in Dinajpur**

On Tuesday, five idols were desecrated at the Jharbari Shashan Kali Temple in the Birganj sub-district of Dinajpur. The incident was reported two days later, according to The Daily Star."We've never seen such an act here," said Janardan Roy, President of the temple committee, as quoted by PTI.Last week, law enforcement agencies arrested four individuals for vandalising a Hindu temple and damaging houses and shops belonging to the Hindu community in the Sunamganj district of northern Bangladesh. Minister of State for External Affairs Kirti Vardhan Singh, in a written reply to the Lok Sabha, revealed that "2,200 cases of violence against Hindus and other minorities in Bangladesh were reported till 8th December 2024, and 112 cases in Pakistan were reported till October 2024."He further stated that the Narendra Modi-led Central Government has taken "serious note" of these incidents."The Government has taken serious note of these incidents and shared its concerns with the Government of Bangladesh. India expects that the Government of Bangladesh will take all necessary measures to ensure the safety and welfare of Hindus and other minorities," he added.

# PM Modi Leaves For Kuwait On 2-Day Visit, To Discuss Trade, Energy, Cultural Partnerships





Prime Minister Narendra Modi on Saturday left to Kuwait on a two-day visit at the invitation of Sheikh Meshal Al-Ahmad Al-Jaber Al-Sabah, the Amir of the State of Kuwait.It is the first visit of the Prime Minister any Indian Prime Minister to Kuwait after 43 years. He will be taking part in the opening ceremony of the 26th Arabian Gulf Cup as a special guest of the Emir of Kuwait.PM Modi Leaves To Kuwait On 2-Day Visit To Discuss Trade Energy Cultural Partnerships India-Kuwait To Lay Roadmap For Future PartnershipIn his departure statement, PM Modi said, "We deeply value the historical connection with Kuwait that has been nurtured over generations. We are not just strong trade and energy partners, but also have shared interest in peace, security, stability and prosperity in the West Asia region. I look forward to my meetings with His Highness the Amir, the Crown Prince and the Prime Minister of Kuwait. It would be an opportunity to chalk out a roadmap for a futuristic partnership for the benefit of our people and the region."The Indian Prime Minister will also be interacting with the Indian diaspora at the 'Hala Modi' community event at Sheikh Saad Al Abdullah Sports Complex. "I eagerly look forward to meeting the Indian diaspora in Kuwait who have immensely contributed to strengthening of bonds of friendship between the two nations," he said in the statement.

**Areas In Focus**

During the bilateral discussions, Prime Minister Modi will engage with Kuwait's leadership to review the full spectrum of bilateral relations. Key areas of focus will include politics, trade, investment, energy, culture, and people-to-people ties. Both sides will also discuss steps to further strengthen these partnerships. In honour of the Prime Minister, the Crown Prince will host a banquet."?I express my gratitude to the leadership of Kuwait for the special gesture of inviting me to the inauguration ceremony of the Arabian Gulf Cup, a premier sporting event in the Gulf region. I look forward to being a part of this celebration of athletic excellence and regional unity.I am confident that this visit will further strengthen and reinforce the special ties and bonds of friendship between the people of India and Kuwait," the statement added.







# ఇద్దరు వైస్ కెప్టెన్లతో బరిలోకి ఆస్ట్రేలియా.. కట్‌చేస్తే.. టీమిండియాకు గుడ్‌న్యూస్.. అదేంటంటే?



బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ మూడు మ్యాచ్‌లు ముగిసినా ఇంకా టైగానే ఉంది. తొలి టెస్టులో భారత్ విజయం సాధించగా, రెండో టెస్టులో ఆస్ట్రేలియా విజయం సాధించింది. కాగా, బ్రిస్బేన్‌లో జరిగిన మూడో మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఇప్పుడు మెల్‌బోర్న్‌లో జరగనున్న నాలుగో టెస్టుకు ఇరు జట్లు సన్నాహాలు ప్రారంభించాయి. ఇంతకు ముందు ఆస్ట్రేలియా జట్టులో ఇద్దరు ఆటగాళ్లకు చోటు కల్పించింది. ట్రావిస్ హెడ్‌తో పాటు స్టీవ్ స్మిత్ కూడా వైస్ కెప్టెన్‌గా నియమితులయ్యారు. అయితే, ఆస్ట్రేలియా చేసిన ఈ చర్య తర్వాత, నాల్గవ టెస్టులో హెడ్ ఆడటంపై మరోసారి ఉత్కంఠ నెలకొంది.

**ఇద్దరు వైస్ కెప్టెన్లను నియమించిన ఆస్ట్రేలియా..**

గబ్బాలో జరిగిన టెస్టు మ్యాచ్‌లో ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ట్రావిస్ హెడ్ గాయపడిన సంగతి తెలిసిందే. ట్రావిస్ హెడ్‌కు గజ్జల్లో గాయమైంది. అయితే, హెడ్ తర్వాత అతని గాయం గురించి చెప్పిన విషయం తెలిసిందే. అతనికి కొంచెం వాపు కలిగి ఉంది. అయితే, అతను మెల్‌బోర్న్ టెస్టు ఆడటంపై ఇంకా సస్పెన్స్ కొనసాగుతోంది. ఇదిలా ఉంటే, గత రెండు టెస్టులకు ఆస్ట్రేలియా జట్టులో మార్పులు చేసి, హెడ్‌తో పాటు స్టీవ్ స్మిత్‌ను వైస్ కెప్టెన్‌గా చేయడంతో, ఈ విషయంపై ఉత్కంఠ మరింత పెరిగింది.

**హెడ్ తప్పుకుంటే టీమిండియాకు ఉపశమనం..**

ఒకవేళ హెడ్ ఫిట్‌గా ఉండి తదుపరి టెస్టు ఆడితే స్మిత్‌తో పాటు వైస్ కెప్టెన్‌గా ఉండరాదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయితే, స్మిత్‌కు వైస్ కెప్టెన్ బాధ్యతలు అప్పగించారు. కాబట్టి, హెడ్ తదుపరి మ్యాచ్‌కు అందుబాటులో ఉండడు. అయితే, దీనికి సంబంధించి ఆస్ట్రేలియా ఎటువంటి ప్రకటన విడుదల చేయలేదు. అయితే, ఇదే జరిగితే టీమిండియా ఊపిరి పీల్చుకోవడం ఖాయం. ఈ సిరీస్‌లో టీమిండియాకు హెడ్ పెను ప్రమాదంగా మారింది. అతని వికెట్ తీయడం భారత బౌలర్లకు కష్టంగా మారింది.

**ఈ సిరీస్‌లో 400కు పైగా పరుగులు..**

ఈ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడు ట్రావిస్ హెడ్. ఇప్పటి వరకు ఆడిన మూడు మ్యాచ్‌ల్లో అతని బ్యాట్ నుంచి పరుగుల వర్షం కురుస్తోంది. పెర్త్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో ఫ్లాప్ అయిన అతను రెండో ఇన్నింగ్స్‌లో 89 పరుగులు చేశాడు. అడిలైడ్‌లో జరిగిన రెండో టెస్టులో హెడ్ 141 బంతుల్లో 140 పరుగులు చేశాడు. గబ్బా టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో అతని బ్యాటింగ్‌లో 152 పరుగులు వచ్చాయి.

# మెల్‌బోర్న్‌లో విరాట్ కోహ్లి సెంచరీ పక్కా.. ఇదిగో గణాంకాలు..

మెల్‌బోర్న్ మైదానంలో విరాట్ కోహ్లీ రికార్డు బలంగా ఉంది. విరాట్‌కు సెంచరీ చేసిన హిస్టరీ కూడా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో విరాట్ కోహ్లి మరో సెంచరీ సాధించగలడనే మాట వినిపిస్తోంది. టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లి %వీజ+%లో మూడు టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. మూడింటిలో కోహ్లి గణాంకాలు అద్భుతమైనవి. విరాట్ ప్రస్తుతం బ్యాడ్ ఫామ్ లో ఉన్న సంగతి తెలిసిందే.ఎంసీజీలో ఆడిన మూడు మ్యాచ్‌ల్లో విరాట్ కోహ్లి 316 పరుగులు చేశాడు. ఈ సమయంలో విరాట్ కోహ్లి ఫుల్ స్వింగ్ లో ఉన్నాడు. ఇక నాలుగో టెస్టులో ఎలా ఆడతాడో చూడాలి. ఎంసీజీలో విరాట్ కోహ్లి అత్యధిక స్కోరు 169లుగా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో పెర్త్ టెస్టులో సెంచరీ చేసి మెల్‌బోర్న్ లేదా సిడ్నీలో విరాట్ పరుగులు చేయగలడని అంటున్నారు.ఎంసీజీలో విరాట్ కోహ్లి స్ట్రైక్ రేట్ 52.57గా ఉంది. అయితే ప్రస్తుతం అతను ఆస్ట్రేలియా బౌలర్లతో పోరాడుతున్నాడు. విరాట్ కోహ్లి %వీజ+%లో తన టెస్ట్ మ్యాచ్‌లలో రెండు అర్ధ సెంచరీలు సాధించాడు. ప్రస్తుత సిరీస్‌లో విరాట్‌కు ఒకే ఒక్క సెంచరీ ఉంది.ఎంసీజీ టెస్టులో విరాట్ కోహ్లి సెంచరీ చేశాడు. ఈ సిరీస్‌లో విరాట్ సెంచరీ చేశాడు. మెల్‌బోర్న్‌లో మరో సెంచరీ సాధిస్తే భారీ రికార్డులు సృష్టించనున్నాడు. బోర్డర్-గవాస్కర్ సిరీస్ విరాట్ కోహ్లీకి చివరిది కావొచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో కోహ్లి ప్రతి సందర్భంలోనూ అద్భుతాలు చేసి నిరూపించుకోవాల్సి ఉంటుంది.

**స్క్వాడ్‌లు:**

భారత జట్టు: యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్(కీపర్), రోహిత్ శర్మ(కెప్టెన్), నితీష్ కుమార్ రెడ్డి, రవిచంద్రన్ అశ్విన్, హర్షిత్ రాణా, జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, దేవదత్ పడిక్కల్, రవీంద్ర జడేజా, సర్ఫరాజ్ ఖాన్, అభిమన్యు ఈశ్వరన్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్ దీప్.

ఆస్ట్రేలియా జట్టు: ఉస్మాన్ ఖవాజా, నాథన్ మెక్‌స్వీనీ, మార్నస్ లాబుస్చాగ్నే, స్టీవెన్ స్మిత్, ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్, అలెక్స్ కారీ(కీపర్), పాట్ కమిన్స్(కెప్టెన్), మిచెల్ స్టార్క్, నాథన్ లియోన్, జోష్ హాజిల్‌వుడ్, బ్యూ వెబ్‌స్టర్, జోష్ ఇంగ్లిస్, బ్రెండన్ డాగ్గ్ , సీన్ అబాట్.

# రాజమౌళికి పోటీగా ఒకే ఒక్కడు!

ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో టాలీవుడ్ నుంచి రాజమౌళి స్థానం ఎంతో ప్రత్యేకమైనది. బాహుబలి,ఆర్ ఆర్ ఆర్ లాంటి సినిమాలతో పాన్ ఇండియా లో ఆ స్థానాన్ని దక్కించుకున్నారు. ఆర్ ఆర్ ఆర్ చిత్రానికి గానూ ఆస్కార్ రావడం... జేమ్స్ కామెరాన్ లాంటి దిగ్గజాల ప్రశంసతో ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఫేమయ్యారు. పాన్ ఇండియా చిత్రాలకు శ్రీకారం చుట్టింది ఆయనే కాబట్టి! జక్కన్న భారతీయ పరిశ్రమకి ఎప్పుడూ ప్రత్యేకమే.మరి టాలీవుడ్ నుంచి ఆయనకు పోటీ ఎవరు ఆయన రేంజ్ ని టచ్ చేసింది ఎవరు అంటే సుకుమార్ అనే చెప్పాలి. పుష్ప సినిమాతో పాన్ ఇండియా మార్కెట్ లోకి అడుగు పెట్టిన సుకుమార్ పుష్ప-2తో ఎలాంటి సంచనాలు నమోదు చేసారో తెలిసిందే.



పుష్ప-2 అత్యంత వేగంగా 1500 కోట్ల వసూళ్లను దాటడంతో లెక్కలు మాష్టారు పేరిప్పుడు దేశమంతా మారిమ్రోగిపోతుంది. ముఖ్యంగా నార్త్ లో సుకుమార్ ఓ బ్రాండ్ అయ్యారు.అక్కడ రాజమౌళినే మించి పోయారు అనడంలో అతిశయోక్తి లేదు. అంతకు ముందు సాహోతో సుజిత్ ఆ స్థానంలో ఉండేవాడు. సాహో చిత్రం తెలుగులో ఫెయిలైనా హిందీలో మంచి వసూళ్లను సాధించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ప్రశాంత్ నీల్, చందు మొండేటి, ప్రశాంత్ వర్మ, సందీప్ రెడ్డి వంగా లాంటి వారి పేర్లు వినిపించాయి. వీళ్లు పాన్ ఇండియాలో నార్త్ మార్కెట్ నుంచి భారీగా వసూళ్లు రాబట్టారు. కానీ వాళ్ల స్థానాన్ని కచ్చితంగా నిర్దేశించలేని పరిస్థితి.అయితే పుష్ప-2 విజయం తర్వాత రాజమౌళి తర్వాత దేశంలో నెంబర్ 2 స్థానం మాత్రం సుకుమార్ దే అన్నది మెజార్టీ వర్గం అభిప్రాయం. సౌత్ నుంచి రాజమౌళి తీసిన బాహుబలి రెండవ భాగం 1800 కోట్ల వసూళ్లను సాధిస్తే. సుకుమార్ పుష్ప -2 ఇప్పటికే 1500 కోట్ల వసూళ్లను సాధించింది. మరో 300 కోట్లు సాధిస్తే బాహుబలి -2ని బీట్ చేస్తుంది. కానీ ప్రపంచ వ్యాప్తంగా రాజమౌళి గుర్తింపు ఎంతో ప్రత్యేకమైనది. ఆస్కార్ ఘనుడు. హాలీవుడ్ దిగ్గజాలతోనే ప్రశంసలు అందుకున్న ఏకైక ఇండియన్ లెజెండ్.

# కిసిక్ బ్యూటీకి కసెక్కించే ఆఫరా?




ఒక్క ఐడియా జీవితాన్నే మార్చేస్తుంది అన్నట్లు! ఒక్క పాట శ్రీలీల జీవితంలో ఓ కొత్త టర్నింగ్ నే తీసుకొస్తుందా? అంటే అవుననే తెలుస్తోంది. ఇటీవల రిలీజ్ అయిన 'పుష్ప-2' లోని కిసిక్ పాటతో పాన్ ఇండియాలో అమ్మడు ఓ వెలుగు వెలిగిన సంగతి తెలిసిందే. కిస్ కిస్ కిసిక్ అంటూ కుర్రాళ్లను ఓ ఊపు ఊపేసింది. అప్పటి వరకూ హీరోయిన్ గా సినిమాలు చేసిన అమ్మడు ఒక్క సారిగా ఐటం భామగా తెరపై కనిపించే సరికి కొత్త ఇమేజ్ ఫామ్ అయింది.శ్రీలీల మంచి డాన్సర్ కావడంతో? ఆ ఛాన్స్ వరించింది. పాటలో అమ్మడి ఎక్స్ ప్రెషన్స్, హిప్ మూవ్ మెంట్స్ ప్రతీది యూత్కి పర్ఫెక్ట్ గా కనెక్ట్ అయింది. దీంతో శ్రీలీలకు ఇప్పుడు ఏకంగా బాలీవుడ్ లో ఐటం పాటల్లో నర్తించే అవకాశాలే వస్తున్నాయని వినిపిస్తుంది. సొగసరిని రెండు బిగ్ ప్రొడక్షన్ హౌసెస్ ఐటం పాట కోసం అప్రోచ్ అయినట్లు బాలీవుడ్ మీడియాలో వార్తలొస్తున్నాయి. ఇదే నిజమైతే శ్రీలీల కెరీర్ కొత్త టర్నింగ్ తీసుకున్నట్లే. బాలీవుడ్ లో ఐటం పాటలకు ప్రత్యేకమైన క్రేజ్ ఉంది.స్టార్ హీరోల సినిమాల్లో అవకాశం వస్తే హీరోయిన్లే ఐటం భామలుగా మారిపోతారు. అలాగే ఐటం పాటలకంటూ కొంత మంది స్పెషలిస్ట్ లు ఉన్నారు. మలైకా అరోరా, జాక్వెలిన్ పెర్నాండేజ్, నోరా పటేహి, మల్లికా షెరావత్ లాంటి వాళ్లు ఐటం భామలుగా ఎంతో ఫేమస్. కరీనా కపూర్, కత్రినా కైఫ్ లాంటి వాళ్లు ఐటం పాటల్లో నటించారు. వాళ్లను దాటి ఐటం పాట మరో భామకు రావడం అన్నది అంత సులభం కాదు. కానీ ఇప్పుడా బోర్డర్ ను శ్రీలీల దాటుతున్నట్లే కనిపిస్తుంది.వచ్చిన అవకాశాల్ని వినియోగించుకోగల్గితే శ్రీలీల మార్కెట్ లో ఓ బ్రాండ్ గా మారిపోతుంది. మరి ఆ ఛాన్స్ తీసుకుంటుందా? లేదా? అన్నది చూడాలి. అయితే శ్రీలీల పెద్ద హీరోయిన్ అవ్వాలని ఇండస్ట్రీకి వచ్చింది. హీరోయిన్ గా కొన్ని సినిమాలు చేసింది. టాలీవుడ్ లో మంచి అవకాశాలు వస్తున్నాయి. మరి ఇలాంటి సమయంలో ఐటం పాటలకు రైట్ టైమ్ ? అన్నదా? ఆలోచించాల్సిన విషయమే.

# కాంచన-4.. ఆమెకు గోల్డెన్ ఛాన్స్

కాంచన సిరీస్ చిత్రాలు.. హార్రర్ కామెడీ నేపథ్యంతో రూపొంది ఎలాంటి హిట్ అయ్యాయో అందరికీ తెలిసిందే. కాంచన ఫ్రాంచైజీలో ఇప్పటి వరకు మూడు సినిమాలు ప్రేక్షకుల ముందుకు రాగా.. అన్నీ కూడా మంచి రెస్పాన్స్ అందుకున్నాయి. ఆడియన్స్ ను కడుపుబ్బా నవ్వించాయి. ఓ రేంజ్ లో మెప్పించాయి. హారర్ థ్రిల్ ను కూడా కలిగించాయి.అయితే హార్రర్ కామెడీ జోనర్ లో సరికొత్త ట్రెండ్ సెట్ చేసిన రాఘవ లారెన్స్.. మూడు భాగాలకు కూడా దర్శకత్వం వహిస్తూ లీడ్ రోల్ లో నటించారు. ఇప్పుడు కొద్ది రోజుల క్రితం కాంచన సిరీస్ లో నాలుగో మూవీని కూడా అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. ఈ సారి లారెన్స్.. నటిస్తూ దర్శకత్వం చేయడమే కాదు.. నిర్మాతగా కూడా వ్యవహరించనున్నట్లు టాక్ వినిపిస్తోంది.2024 సెప్టెంబర్ లో కాంచన-4 షూటింగ్ స్టార్ట్ అవుతుందని ఆ మధ్య జోరుగా ప్రచారం సాగింది. కానీ ఇంకా మొదలు కాలేదు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నట్లు తెలుస్తోంది. క్యాస్టింగ్ ను ఫిక్స్ చేస్తున్నారట మేకర్స్. షూటింగ్ మొదలు పెట్టేందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది.పొంగల్ తర్వాత షూటింగ్ మొదలుకానున్నట్లు ఇప్పుడు వార్తలు వస్తున్నాయి. అయితే కాంచన-4లో హీరోయిన్ గా పూజా హెగ్డేను సెలెక్ట్ చేసినట్లు కొద్ది రోజుల క్రితం వార్తలు వచ్చాయి. ఆ తర్వాత బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ ను ఫిక్స్ చేసినట్లు టాక్ వినిపించింది. సినిమాల విషయంలో ఎంతో సెలెక్టివ్ గా ఉండే మృణాల్.. మంచి ఛాన్స్ అందుకుందని అనుకున్నారు.ఇప్పుడు పూజానే హీరోయిన్ గా మేకర్స్ కన్ఫర్మ్ చేసినట్లు తెలుస్తోంది. త్వరలోనే అఫీషియల్ గా అనౌన్స్ చేయనున్నారట. స్పెషల్ పోస్టర్ ను కూడా రిలీజ్ చేయనున్నట్లు సమాచారం. మొత్తానికి సరైన హిట్ కోసం వెయిట్ చేస్తున్న పూజా.. సూపర్ ఛాన్స్ అందుకున్నారని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.ఇక పూజా సినిమాల విషయానికొస్తే.. విజయ్ దళపతి 69లో హీరోయిన్ గా నటిస్తున్నారు. దళపతి కెరీర్ లో చివరి సినిమా అదే. సూర్య 44లో ఫిమేల్ లీడ్ రోల్ పోషిస్తున్నారు. ఇప్పటికే ఆ మూవీ షూటింగ్ పూర్తి అయింది. వాటితోపాటు మరిన్ని సినిమాల్లో నటిస్తున్నారు. ఇప్పుడు కాంచన-4లో నటించే ఛాన్స్ అందుకున్నారు! మరి పూజా తన అప్ కమింగ్ చిత్రాలతో ఎలాంటి హిట్స్ అందుకుంటారో వేచి చూడాలి.



# త్రిప్తి.. స్టార్స్‌ని వెనక్కి నెట్టి మరీ..!



ఎన్నాళ్ల నుంచి సినిమాలు చేస్తున్నాం అన్నది కాదు ఎప్పుడు పాపులర్ అయ్యామన్నది లెక్క అని చెప్పినట్టుగా సినిమాల్లోకి వచ్చి ఎన్నేళ్లు అవుతున్నా ఒక్క టర్న్ కోసం కొందరు ఎదురుచూస్తుంటారు. అలాంటి టర్న్ వచ్చినప్పుడు మాత్రం వారి క్రేజ్ అమాంతం పెరుగుతుంది. ప్రస్తుతం అలాంటి దశలో తనకు వచ్చిన ఈ పాపులారిటీని సూపర్ గా ఎంజాయ్ చేస్తుంది త్రిప్తి డిమ్రి. యానిమల్ సినిమాకు ముందు కూడా అమ్మడు సినిమాలు, మ్యూజిక్ వీడియోస్ చేసింది. కానీ ఎందుకో అవేవి వర్క్ అవుట్ కాలేదు.కానీ యానిమల్ తో అమ్మడు సెన్సేషన్ సృష్టించింది. అందులో చేసిన పాత్ర నిడివి తక్కువే అయినా కూడా ఇంపాక్ట్ బాగా కలిగించింది. తద్వారా త్రిప్తి కెరీర్ ఒక రేంజ్ లో దూసుకెళ్తుంది. అంతేనా ఆడియన్స్ లో తన ఇమేజ్ ని డబుల్ చేసుకుంది. త్రిప్తి చేస్తున్న గ్లామర్ షోకి ఆడియన్స్ అంతా అలా పడి ఉంటున్నారన్నది నిజం. కెరీర్ మొదట్లో తనను ఎవరు గుర్తించకపోయినా యానిమల్ తర్వాత తనకు వచ్చిన ఈ ఐడెంటిటీని చూసి సూపర్ హ్యాపీగా ఫీల్ అవుతుంది అమ్మడు.ఇక 2024 లో మరో అచీవ్ మెంట్ సాధించింది త్రిప్తి. సాధారణంగా బాలీవుడ్ లో స్టార్స్ తాకిడి ఎక్కువే. అక్కడ అందరినీ దాటుకుని నమ్బర్ 1 గా నిలవడం చాలా కష్టం. కానీ ఎంతోమంది స్టార్స్ ఉన్నా కూడా గూగుల్ సెర్చ్ లో త్రిప్తి నంబర్ 1 గా నిలిచింది. గూగుల్ సెర్చ్ లో త్రిప్తి మిగతా హీరోయిన్స్ అందరినీ వెనక్కి నెట్టేసింది. ఇదంతా యానిమల్ సినిమా ప్రభావమే అని తెలిసిందే. అయినా కూడా అమ్మడు ఎన్నో ఏళ్లుగా కష్టపడుతున్నా రాని ఇమేజ్ ఒక్క సినిమాతో వచ్చేసింది.త్రిప్తి తెర మీద చూస్తే చాలు బీ టౌన్ ఆడియన్స్ ఊగిపోతున్నారు. ఈమధ్య వచ్చిన రెండు సినిమాలు కూడా ఆమె గ్లామర్ డోస్ ని బాగానే వాడుకున్నట్టు అనిపించింది. ప్రస్తుతం చేతినిండా సినిమాలతో అమ్మడు అదరగొట్టేస్తుంది. సౌత్ సినిమాల నుంచి ఆఫర్లు వస్తున్నా ఎందుకో అమ్మడు ఆలోచిస్తుందని తెలుస్తుంది. ఐతే యానిమల్ పార్క్ లో త్రిప్తి ఉంటుందా.. మళ్లీ తన అంద చందాలతో ఆడియన్స్ ని మెప్పిస్తుందా అంటూ సోషల్ మీడియాలో త్రిప్తి గురించి చర్చిస్తున్నారు. ఏది ఏమైనా యానిమల్ తో అందరితో పాటు త్రిప్తికి కూడా బాగా కలిసి వచ్చిందని చెప్పొచ్చు. ఈ టైంలోనే త్రిప్తి సౌత్ ఎంట్రీ ఇచ్చి ఇక్కడ ఒకటి రెండు హిట్లు సాధిస్తే కెరీర్ పర్ఫెక్ట్ గా సెట్ అయినట్టే అని చెప్పొచ్చు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM